ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం

Telephone : 4343

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
పేజీలు : 64 • వెల : 40 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 11 :: సంచిక 231 | విజయవాడ, ఫిబ్రవరి 23, 1971 మంగళవారం | 6 పేజీలు :: 12 పైసలు

పోస్టర్లపై "నిర్యుద్ధ" సంధి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— ఒక పార్టీ ఎన్నికల పోస్టర్లను మరొక పార్టీ వారు చించివేసుకోకుండా వుండాలని న్యూఢిల్లీ పార్లమెంటరీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న అన్ని రాజకీయ పక్షాల అభ్యర్థులు, ఇండిపెండెంట్లు నేడొక ఒడంబడికకు వచ్చారు.

అన్ని పక్షాలకు చెందిన ఎనిమిది మంది అభ్యర్థుల సంయుక్త సమావేశాన్ని పోలీస్ సూపరింటెండెంట్ ఏర్పాటు చేశారు. ఎన్నికల సభలలో జాగుప్సాకరమైన భాషను వాడరాదని కూడా వీరు అంగీకారానికి వచ్చారు. ఎవరూ ఎవరి సభలను చెదరగొట్ట కూడదనీ సంధి కుదుర్చుకున్నారు.

హత్యాకాండకు నిరసనగా బెంగాల్‌లో ప్రశాంతంగా బంద్

విద్యాసంస్థల, పరిశ్రమల, వాణిజ్య కేంద్రాల మూసివేత

పౌర అధికారులు పూర్తిగా విఫలులైనందున సైన్యానికి పరిపాలన అప్పగించాలని శ్రీ గోరే సూచన

ఫిబ్రవరి 26 వ తేదీన ఎన్నికల అధికారిచే వివిధ పక్షాల అగ్రనాయక సమావేశం ఏర్పాటు

కలకత్తా, ఫిబ్రవరి 22—

కడచిన శనివారంనాడు ఫార్వర్డ్‌బ్లాక్ అధ్యక్షుడు శ్రీ హేమంత కుమార్ బసు హత్యకు నిరసనగా రాష్ట్ర ప్రజలు 24 గంటల బంద్ తలపెట్టడంతో పశ్చిమ బెంగాల్‌లో సాధారణ జీవితం నేడు స్తంభించింది.

ఈ బంద్‌కు కమ్యూనిస్టు పార్టీ, తదితరాని మిత్రపార్టీల నాయకత్వానవున్న వామపక్ష సంఘటన, మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన వున్నవామపక్ష సంఘటన పిలుపునిచ్చాయి.

ఈ విజ్ఞప్తిని అనేక ఇతర రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్ సంస్థలు బలపర్చాయి.

నిర్మానుష్యంగావున్న కలకత్తా వీధులు

ప్రక్కలు, బస్సులు, టాక్సీలు నిలిచిపోవడంతో కలకత్తా వీధులు నేడు నిర్మానుష్యంగా వుంది.

రాష్ట్రంలోని తూర్పు, ఆగ్నేయ రైల్వే ఆఫీసులు మూతపడివున్నాయి. రైళ్ళు స్థంభించిపోయాయి. నగరంనుంచి దూర ప్రాంతాలకు బయలుదేరవలసిన రైళ్ళు రద్దు అయాయి. నగరంలోకి రావలసిన రైళ్లను రాష్ట్ర సరిహద్దుల వెలుపల నిలిపివేయడం జరిగింది.

కలకత్తానుంచి వెళ్ళవలసిన, నగరానికి రావలసిన విమానాలన్నింటిని రద్దుచేసినట్టు నిన్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ ప్రకటించింది.

అంతర్జాతీయ రాకపోకలకు సంబంధించిన ఎనిమిది విమానాలు మాత్రం మామూలుగా నడిచాయి. అయితే ఎయిర్ ఇండియా మాత్రం అంతర్జాతీయ కేంద్రాలనుంచి వెళ్ళవలసిన విమాన ప్రయాణాలను రద్దుచేసింది.

కలకత్తా రేవులో ఓడలనుంచి సరకుల దిగుమతి, ఎగుమతి పనులు నిలిచిపోయాయి.

శ్రీ హేమంత కుమార్ బసు స్మృత్యర్థం గౌరవసూచకంగా నేడు సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

అత్యవసర సర్వీసులు మినహా, రాష్ట్రానికి మిగతా దేశంతో సంబంధాలు తెగిపోయాయి.

ఆకాశవాణి కేంద్రం మూతపడింది.

అత్యంత ముఖ్యమైన ఎక్స్‌ఛేంజీల వద్ద మాత్రం నామమాత్రపు సిబ్బందితో టెలికమ్యూనికేషన్ సంబంధాలు నెలకొల్పుకోగలుగుతున్నాడు.

బంద్ ప్రారంభంకావడానికి ముందే కూరీ ప్యాసింజర్, మద్రాస్ జనతా ఎక్స్‌ప్రెస్‌లు హౌరాకు చేరుకున్నాయి.

మద్రాసు మెయిల్, బొంబాయిమెయిల్‌సు ఖర్గపూర్ వద్ద నిలిపివేశారు.

బంద్ దృష్ట్యా ఉత్తరబెంగాల్ మీదుగా అస్సాం-తదితర ప్రాంతాలమధ్య నడవవలసిన రైళ్ళు అన్నింటినీ రద్దుచేశారు.

షాపులు మూత

నగరంలోని వివిధ ప్రాంతాలలో షాపులన్నీ మూతపడి వున్నాయి.

చెదురుమదురుగా కొన్ని ప్రాంతాలలో కొద్దిమంది జనం తప్పిస్తే నగర వీధులలో టికెట్స్ లేవు.

అనేకహోట్ల పార్టీ జెండాలతో, వాటి సరసనే నల్లజెండాలతో మృతవీరుల సమాధులు వెలిశాయి.

జిల్లాలలో ప్రశాంతంగా బంద్

వివిధ జిల్లాలలో బంద్ ప్రశాంతంగా సాగుతున్నట్టు పోలీసు కేంద్ర కార్యాలయానికి నేటి ఉదయానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

మామూలుగా ఉదయాన స్నానం చేయడానికి పొరుగు వెళ్ళే గంగానదిపై స్నాన ఘాటికలన్నీ నిర్మానుష్యంగా వున్నాయి.

బ్యాంకింగ్ ఆఫీసులన్నీ మూతపడినాయి.

కలకత్తాలోను, జిల్లాలలోని పోస్టాఫీసులన్నీ మూసివేశారు.

పోలీస్ చౌకీపై దాడి సందర్భంగా ఏడుగురి అరెస్టు

బెహాలా విమాన స్థావరంవద్ద వున్న పోలీసు చౌకీపై నిన్న జరిగిన దాడికి సంబంధించి ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

మొత్తం 56 మందిని విచారణకోసం కస్టడీలోకి తీసుకున్నాయిగాని, ఆరుగురిని మాత్రమే అరెస్టుచేయడం జరిగినదని పోలీస్ అధికారులు చెప్పారు.

నిన్న చౌకీనుంచి దొంగిలించిన రైఫిల్స్, తూటాలు ఇంతవరకు దొరకలేదు.

అరెస్టయినవారు నక్సలైట్లు కాక మరే ఇతర పార్టీకి సంబంధించినవారో పోలీసు అధికారులు చెప్పలేకపోతున్నారు.

ఆదివారంనాడు ముగ్గురి హత్య

ఆదివారంనాడు కలకత్తా, దాని పరిసరాలలో జరిగిన హింసా చర్యలలో ముగ్గురు వ్యక్తులు మరణించారు.

రెండు "రజనీ గంధపు" దండలు

హత్యకావింపబడ్డ శ్రీ హేమంతకుమార్ బసు భౌతిక కాయంవున్న పేటికపైన వుంచిన అనేక పుష్పగుచ్ఛాలతోపాటు రెండు "రజనీ గంధపు" దండలు కూడా వున్నాయి.

అయితే, ఇతర దండలు నేడు. ఇవి నేడు. వీటికి ఎర్రటి అక్షరాలతో ఒక పత్రం జోడు చేసి వుంచి. దానిపై "ఓట్లు కాదు, బుల్లెట్లు. దుఃఖించకండి, నక్సలైట్లను త్రిప్పికొట్టండి" అని వుంచి.

కంఠం తెగివున్న యువకుని కాయం

తూర్పు కలకత్తాలోని ఒక పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఒక చోట కంఠం ఉత్తరించి వున్న ఒక యువకుని భౌతిక కాయం దొరికింది.

అతని శరీరంపై ఎక్కడపడితే అక్కడ కత్తిపోట్లు వున్నాయి. ఈ సందర్భంగా ఒకరిని అరెస్టు చేశారు.

సెంట్రల్ కలకత్తాలో మరొక చోట పోరీసులపై బాంబుదాడి జరుగగా, పోలీసులు తిరిగి కాల్పులు జరిపినప్పుడు ఒకరు గాయపడ్డాడు.

గాయపడిన వ్యక్తిని దుండగులు తమ వెంట తీసుకుపోయారు.

పోలీసులకు మాత్రం రెండు బాంబులు దొరికాయి.

శ్రీ గోరే సూచన

కటక్, ఫిబ్రవరి 22— పశ్చిమ బెంగాల్‌లో పరిపాలనను సైన్యానికి అప్పగించవలసిందిగా ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరే నేడా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో రోజురోజుకీ పెరిగిపోతున్న హింసాకృత్యాలను అణచడంలో పౌర అధికారులు విఫలమైనందున ఇది అవసరమని, ఇంతకుమినహా మరొక గత్యంతరంలేదని శ్రీ గోరే అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం చెలరేగి వున్న పెత్తరిస్టు ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వం తక్కువ అంచనా వేయరాదని, ఈ హింసావిధానానికి బాధ్యులైన పార్టిని నిషేధించాలని శ్రీ గోరే కోరారు.

ప్రస్తుత పరిస్థితులలో పశ్చిమ బెంగాల్‌లో స్వేచ్ఛాయుతమైన, న్యాయసమ్మతమైన ఎన్నికలు జరుగజాలవని ఆయన అన్నారు.

అయితే ఎన్నికలు వాయిదా పడాలాఅని ప్రశ్నిస్తే దానికి శ్రీ గోరే ఏమీ సమాధానం చెప్పలేదు.

వివిధ పక్షాల సభ

కలకత్తా, ఫిబ్రవరి 22 — ఇటీవల కాలంలో కొందరు అభ్యర్థులపై హత్యా

(మిగతా 3 వ పేజీలో)

రాష్ట్రంలో అన్నదమ్ముల, అక్కచెల్లెళ్ళ పోటీ

హైదరాబాద్ ఫిబ్రవరి 22— ఆంధ్రప్రదేశ్‌లో జరిగే ఎన్నికలలో రెండు నియోజకవర్గాలలో అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళు ఒకరిపై మరొకరు వేర్వేరు పార్టీ టిక్కెట్లపై పోటీ చేస్తున్నారు.

భద్రాచలం సీటుకు శ్రీమతి వాజి రమణారావు, శ్రీమతి రాధాబాయ్ ఆనందరావు పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గంనుంచి మొత్తం అర్గురు పోటీ చేస్తున్నారు.

శ్రీమతి రాధాబాయ్ రద్దు అయిన లోక సభ సభ్యురాలు. ఆమె ఇప్పుడు కొత్త కాంగ్రెసు టిక్కెట్టుపై పోటీ చేస్తున్నారు. శ్రీమతి రమణారావు ప్రతిపక్ష కాంగ్రెసు తరపున పోటీచేస్తున్నారు.

హిందూపూర్ నియోజకవర్గంనుంచి ప్రతిపక్ష కాంగ్రెసు తరపున శ్రీ రవీంద్రరెడ్డి, అధికార కాంగ్రెసు తరపున శ్రీ బయ్యారెడ్డి పోటీ చేస్తున్నారు. వీరిరువురు అన్నదమ్ములే. ఈ నియోజకవర్గంలో నల్గురు ఇండిపెండెంట్స్ పోటీ చేస్తున్నారు.

లోకం తీరు

"ఓడినా, గెలిచినా, మళ్ళీ ఎన్నికలవరకు మన పేరు గోడల మీద గొప్పగా వుంటుంది."

ఆనంద్‌లో పోలీసు కాల్పులు: ఇరువురి మృతి

గుజరాత్‌లో ఎన్నికల కొట్లాటలు సందర్భంగా

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 22—

ఆనంద్ పార్లమెంటరీ నియోజకవర్గం పెట్లాడ్‌లో రెండు కాంగ్రెసు పార్టీలకు చెందిన అనుయాయులు కొట్లాటలకు దిగగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపినట్టు, ఇరువురు మరణించగా పలువురు గాయపడినారని నేడిక్కడకు ఆలస్యంగా అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది

ఒక వ్యక్తి కాల్పులలో అక్కడికక్కడే మరణించినట్టు, మరొక వ్యక్తి బరోడా ఆసుపత్రిలో నేటి ఉదయం గాయాలతో మరణించినట్టు తెలుస్తున్నది.

మరొక వ్యక్తికి ప్రమాదకరమైన గాయాలు తగిలినాయి. అతనికి బరోడా ఆసుపత్రిలో చికిత్స జరుగుతోంది.

పెక్కుసార్లు బాష్పవాయువు ప్రయోగించినా కొట్లాటలకు దిగిన గుంపులను చెదరగొట్టలేకపోవడంతో పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది.

గుజరాత్‌లో ఎన్నికల కొట్లాటల సందర్భంగా పోలీసులు కాల్పులు జరపడం ఇదే ప్రథమం.

పోలీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ సమాచారం ప్రకారం రెండు రౌండ్లు కాల్పులు జరిపారు.

ఇక్కడకు అందిన సమాచారం ప్రకారం ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. ఎస్. సోలాంకి తరపున జరిగిన ఒక ఊరేగింపులో కొందరు చేసిన అసభ్యకరమైన నినాదాలపట్ల కొందరు ఆగ్రహంతో అభ్యంతరం చెప్పగా మాటమాట పెరిగి సోడాసీసాల కొట్లాటక్రింద పరిణమించింది.

పోలీసులు కలుగజేసుకొని లాఠీఛార్జి జరిపారు. పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నదని పోలీసు అధికారి చెప్పారు.

కేరళలో పోలింగ్ తేదీల మార్పు

రాష్ట్ర ప్రభుత్వం సూచనకు ఎలెక్షన్ కమిషన్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— కేరళలో పోలింగ్ మార్చి 6, 9 తేదీలలో జరగాలన్న కేరళ ప్రభుత్వం సూచనకు ఎలెక్షన్ కమిషన్ ఆమోదించింది.

కేరళలో పోలింగ్ తేదీలకు సంబంధించిన ప్రకటనను అసాధారణ గెజిట్‌లో ప్రచురిస్తారు.

పది లోకసభ నియోజకవర్గాలలో మార్చి 6 వ తేదీన, మిగతా నియోజకవర్గాలలో 9వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

(తొలి వార్తలు 6 వ పేజీలో)

ఎన్నికల పర్యటనలో ప్రధానిచే ప్రభుత్వ విమానం వినియోగం

అక్రమం కాదని ఢిల్లీ హైకోర్టు నిర్ణయం: అయిదు ప్రతిపక్షాల రిట్ పిటిషన్ త్రోసివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22—

ఢిల్లీ హైకోర్టులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా రిట్‌ను పొందడానికి అయిదు ప్రతిపక్షాలు సంయుక్తంగా చేసిన ప్రయత్నాలు విఫలమైనాయి.

ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగించుకొనడం నుంచి ప్రధానిని, ఇతర అధికార కాంగ్రెసు నాయకులను నివారించాలన్న పిటిషన్‌ను హైకోర్టు త్రోసివేసింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ హెచ్. ఎల్. ఖన్నా కాన్‌స్టిట్యూషన్ బెంచి తీర్పును ప్రకటించారు.

ప్రాథమిక స్వత్వాలను ఉల్లంఘించినట్టు పిటిషనర్లు రుజువు చేయలేక పోయారని ఆయన అన్నారు.

ప్రభుత్వానికి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి, అధికార కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు వ్యతిరేకంగా ఈ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్‌లలో శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి (బి.కె.డి.), శ్రీ ఎస్. ఎస్. భాండారి (జనసంఘం), శ్రీ దహ్యాభాయ్ పటేల్ (స్వతంత్ర), శ్రీ ఎస్. వెంకట్రామ్ (ఎస్. ఎస్. పి.) వున్నారు.

లోకసభ మధ్యంతర ఎన్నికలలో అధికార కాంగ్రెసుపార్టీ ప్రచారానికి ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులు ప్రభుత్వ యంత్రాంగాన్ని వినియోగిస్తున్నట్టు పిటిషనర్లు ఆరోపించారు.

ఎన్నికల పర్యటనలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వ విమానాన్ని ఉపయోగిస్తున్నట్టు వారు ఫిర్యాదుచేశారు. ఈ కేసులో నిర్ణయించిన ముఖ్యాంశాలలో ఇది ఒకటి.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఖన్నా 32 పేజీల తీర్పును చదివి వినిపించారు. అయన తమ తీర్పులో ఇలా చెప్పారు:

"మేము అన్ని విషయాలను సాకల్యంగా పరిశీలించాము. ఎన్నికల అవసరాల నేపథంగా అనధికార కార్యక్రమాలకు బి.ఎ.ఎఫ్. విమానాన్ని ప్రధాని ఉపయోగించే విషయమై జారీచేసిన ఉత్తర్వులు, అదేశాలు అక్రమమైనవి కావని మేము భావించాము.

"ప్రధాని పదవిలో వున్న వ్యక్తి విమానాన్నో, హెలికాప్టర్‌నో ఉపయోగిస్తే, ఇతర రాజకీయ పక్షాల నాయకుల కంటె ఎక్కువ చురుకుగా ప్రచారాన్ని సాగించడానికి వీలువుంటుందనడంలోపం దేహంలేదు. కాని, కార్యభారాన్నిబట్టి ఇట్టి పద్ధతిని అవలంబించడం తప్ప మార్గాంతరం కానరావడం లేదు.

"ప్రభుత్వ విమానాన్ని ఉపయోగించడానికి ప్రధానికి అవకాశం కల్పించినంత మాత్రాన ఆ పదవిలోవున్న వ్యక్తిపట్ల పక్షపాతం వహించినట్టు చెప్పజాలము. ప్రజా సంక్షేమం దృష్ట్యా, ఔచిత్యం దృష్ట్యా ఈ విషయాన్ని పరిశీలించడం జరగాలి.

కేంద్ర మంత్రులు పార్టీ ప్రచారంకోసం ప్రభుత్వపు కార్లను, జీపులను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణ గురించి ప్రస్తావిస్తూ తీర్పులో న్యాయమూర్తులు ఇలా పేర్కొన్నారు:

"ప్రభుత్వ వాహనాలను పార్టీ అవసరాలకు వినియోగిస్తున్నారన్న విషయమై పిటిషనర్లు ఎట్టి వివరాలను అందజేయలేక పోయారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్లను, జీపులను కేంద్ర మంత్రులు ఉపయోగించినందుకు అధ్యంతరం తెల్పుతున్న కేసులో వీరు భాగస్వాములుగా కూడా లేరు.

"మాకు లభించిన సాక్ష్యాన్నిబట్టి రాజ్యాంగంలోని 14 వ సూత్రాన్ని అతిక్రమించినట్టు మేము అభిప్రాయపడలేదు. రిట్‌ను జారీ చేయవలసిన అవసరంవున్నట్టు మేము భావించడం లేదు.

"మాకు సమర్పించిన వివరాలను బట్టి అధికారపక్షం అభ్యర్థుల తరపున ప్రచారం కావించడానికి రాష్ట్ర ప్రభుత్వాలుకాని, ప్రభుత్వ ఆధీనంలో గల ఇతర సంస్థలుకాని ప్రజా ధనాన్ని వెచ్చించి, సభలను నిర్వహించినట్టుగా మేముమిశ్వసించలేకపోయాము.

"మంత్రులు ఎన్నికల పర్యటనలు చేస్తున్న సమయంలో ప్రజా ధనాన్ని వినియోగించడంద్వారా వారికి ప్రభుత్వోద్యోగులు తోడ్పాటును సమకూర్చుతున్నారన్న ఆరోపణను కూడా రుజువు చేయలేకపోయారు.

"అధికార పక్షం తరపున ప్రచారాన్ని చేయడానికి ఆలిండియా రేడియోను, టెలివిజన్‌ను సాధనాలుగా వినియోగిస్తున్నారన్న ఆరోపణ గురించి కూడా మేము పరిశీలించాము. అయితే, ప్రసారానికి వార్తలను ఎన్నుకొనడానికి అనుసరించవలసిన సూత్రాలపట్ల పిటిషనర్లు ఎట్టి తీవ్ర అభ్యంతరాన్ని చెప్పలేదు. ప్రస్తుతం కొన్ని సూత్రాలను పాటిస్తున్నప్పటికి వార్తాప్రసారంలో ప్రభుత్వ పక్షానికి అధికంగ చూపుతున్నట్టు మాత్రమే వారు నిందించారు. కాని, పక్షపాత దృష్టితో ప్రసారంచేసిన ఒక్కవార్తను కూడా వారు ఉదహరించలేకపోయారు.

ప్రయోగ పరీక్షకు రాకెట్ సిద్ధం

శ్రీహరికోటవద్ద ఏర్పాట్లు

మద్రాసు, ఫిబ్రవరి 22— నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటవద్ద దేశీయ రాకెట్ ప్రయోగ పారదం, ప్రయోగ వేదిక సిద్ధమైనాయని తుంబా రాకెట్ ప్రయోగకేంద్రం డైరెక్టర్ శ్రీ హెచ్. జి. ఎస్. మూర్తి నేడు ప్రకటించారు.

తుంబావద్ద తయారు చేయబడిన దేశీయ రాకెట్ ప్రయోగ పరీక్షను వచ్చే మూడు నెలలో జరుపనున్నట్టు ఆయన తెలిపారు.

శ్రీహరికోట ప్రాంతంలో ప్రథమదశ వచ్చేనెలలో పూర్తి అవుతుందని, సూలూరుపేట నుంచి శ్రీహరికోటదీవికి దారితీసే రోడ్లన్నీ పూర్తి అయినాయని ఆయన తెలిపారు.

అణుశక్తి కమిషన్ ఛైర్మన్ శ్రీ విక్రమ్ సారాభాయి ఫ్రెంచి రోజసీ సంస్థ నిపుణులు ఇద్దరు నేడు శ్రీ హరికోట సందర్శనకు వెడుతున్నారని శ్రీ మూర్తి కోరారు.

"ప్రధాని ఇందిరా గాంధితో రాజీపడే ప్రశ్న లేదు"

పాతకాంగ్రెస్ నాయకుడు మురార్జీ స్పష్టీకరణ

సూరత్, ఫిబ్రవరి 22—

ప్రధానితో తాను ఎన్నడూ రాజీపడబోనని, తిరిగి ఆమె పార్టీలో చేరబోనని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయి నేడు స్పష్టం చేశారు.

సిద్ధాంతాల విషయంలో 1964 లో రాజీపడిన పక్షంలో అప్పరతను దేశానికి ప్రధానిగా ఎన్నికై వుండే వాడినని ఆయన అన్నారు.

తనకు మెజారిటీ రాదని భావించిన పక్షంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎన్నికలను వాయిదా వేయగలరన్న ఆరోపణలను శ్రీ మురార్జీ త్రోసిపుచ్చారు. రాజ్యాంగం ప్రకారం వచ్చే ఏడాది బడ్జెట్టును మార్చి 31వ తేదీ లోపుగా పార్లమెంటు ఆమోదించవలసి వున్నందువల్ల ఎన్నికలు వాయిదా వేయడం సాధ్యపడదని ఆయన అన్నారు.

ఎన్నికలను వాయిదా వేసే పరిస్థితి ఉత్పన్నం కానప్పటికీ, కొత్త కాంగ్రెసు తిరిగి అధికారంలోనికి వచ్చిన పక్షంలో ప్రజల స్వేచ్ఛకు ముప్పు ఏర్పడుతుందని, దేశంలో మరింత విభజన జరుగుతుందని శ్రీ మురార్జీ హెచ్చరించారు.

మైసూరు అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఎస్. డి. కొత్వాల్ ఎర్లమెంటరీ ప్రజాస్వామ్య విజయవంతం కావడానికి క్రమశిక్షణ, ఓర్పు దర్శనిరతి, అల్ప సంఖ్యాక వర్గాలపట్ల ఆదరం ముఖ్యావసరాలని అభిదాషించినట్టు ధర్వార్ వార్త.

కరీంనగర్ జిల్లాల ఎన్నికల కొట్లాట

కొత్తకాంగ్రెసుకార్యకర్త మృతి చెందినట్టు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ సరసారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22— కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో అధికార కాంగ్రెసు కార్యకర్తలపై అహింసాత్మం చేసి ఒకని మృతికి కారణమైన ప్రజాసమితి కార్యకర్తలగూండా చర్యలను ప్రజలు తీవ్రంగా ఖండించాలని అధికార కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. సరసారెడ్డి నేడొక ప్రకటన చేశారు.

తమ కార్యకర్తలపై సోడాబుడ్లు, లాఠీలతో ప్రజాసమితి కార్యకర్తలు దాడి చేస్తున్నారని, తమ వాహనాలకు నష్టం కలుగజేస్తున్నారని ఆయన ఆరోపించారు.

రాష్ట్ర యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. ఇంద్రసేనరెడ్డి నేడొక ప్రకటనలో ప్రజాసమితి కార్యకర్తల దౌర్జన్యాలు గూండాచర్యలకు తలపడుతున్నారని ఆరోపిస్తూ, వారి చర్యలను తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశాడు.

ప్రజాసమితి కార్యకర్తలు తమ చేతలను అదుపులోకి తెచ్చుకొనని పక్షంలో రాగల తీవ్ర పరిణామాలకు వారే బాధ్యత వహించవలసి వుంటుందని ఆయన హెచ్చరించాడు.

వికారాబాద్‌లో అల్లరి

తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుడు వికారాబాద్‌లో నిన్న జరిగిన సభలో ప్రజాసమితి కార్యకర్తలు అల్లర్లు చేయడంవల్ల ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడినట్టు తెలంగాణా కాంగ్రెసు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఆ సమావేశంలో తెలంగాణా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, హైదరాబాద్ నుంచి పోటీచేస్తున్న పార్టీ అభ్యర్థి కెప్టెన్ అన్సారీ ప్రసంగించారు. అడ్డు సమాధి వచ్చినప్పటికీ వారు తమ ప్రసంగాన్ని కొనసాగించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22— ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ సజ్జాద్ హైదర్ నేటి ఉదయం తిరిగి ఇక్కడికి వచ్చారు.

ఆంధ్రజ్యోతి
విజ్ఞప్తి

న్యూస్‌ప్రింట్ ధర, రవాణా ఖర్చులు, ఇతర ఖర్చులు విపరీతంగా పెరిగినందున "ఆంధ్రజ్యోతి" దినపత్రిక చందా రేట్లను మా అభీష్టానికి వ్యతిరేకమైనప్పటికి 1971 మార్చి 1 వ తేదీనుంచి తప్పనిసరిగా పెంచవలసివచ్చిందని మనవిచేస్తున్నాము. ఉన్నత్రప్రమాణాలతో పాఠకులు ఆశించేమేరకు ఉత్తమ సేవలను అందజేయగలమని మా మనవి. పాఠకులు, ఏజెంట్లు, అభిమానులు ఎప్పటివలె తమ సహాయ సహకారాలను అందజేయగలరని ఆశిస్తున్నాము.

విక్రయ ధరలు

ఆంధ్రజ్యోతి దినపత్రిక	15 పైసలు
ఆంధ్రజ్యోతి ఆదివారం సంచిక	18 పైసలు

చందా వివరాలు
(ఆదివారం సంచికతోసహా)

	ఏజెంట్ల ద్వారా రూ—పై.	పోస్టుద్వారా రూ—పై.
నెలకు	4.62	5.34
3 మాసాలకు	13.86	16.02
6 మాసాలకు	27.72	32.04
సంవత్సరానికి	55.44	64.08

సూచన:— ఇంతవరకు చెల్లించిన చందాలను 1-3-71 వ తేదీ నుంచి పై రేట్ల ప్రకారం సవరించడం జరుగుతుంది.

విజయవాడ,
18-2-71.

మేనేజరు,
"ఆంధ్రజ్యోతి".

ప్రకటన నెం: 1
మీ జోటు
శ్రీ టి.యల్.కాంతారావు సమర్పించు
సంజీవి పిక్చర్సు
ప్రేమజీవులుకే!
విడుదల
ప్రారంభతేదీ 5-3-71
ఆటతో
ఉదయం ప్రారంభం
అర్థవంతమైన కథ! ఇదియదార్థగాథ! పేదమనసుల ప్రణయగాథ!
వాగ్దానాలు! మంచిపినోదం! మధుర సంగీతం!
మిగతా అర్హతలు, వాగ్దానాలు తదుపరి ప్రకటనలలో చూడండి!

1971 ఫిబ్రవరి 23 మంగళవారం
శ్రీ సాధారణనామ సంవత్సరం మాఘ బహుళ త్రయోదశి
త్రయోదశి: రా॥ 10-15 ఉత్తరాషాడ: ఉ॥ 10-54
వర్జ్యం: పు॥ 2-31 నుంచి 3-57 వరకు

* * *

1971 ఫిబ్రవరి 24 బుధవారం
శ్రీ సాధారణనామ సంవత్సరం మాఘ బ॥ చతుర్దశి
చతుర్దశి: సా॥ 6-55 శ్రవణం: ఉ॥ 8-31
ధనిష్ఠ: తె॥ 5-47
వర్జ్యం: పు॥ 12-04 నుంచి 1-29 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

బలిపరంపర

ఈ మధ్యంతరం ఎన్నికలు బలిగొన్న పెక్కుమందిలో అతిముఖ్యుడు, అశేషగా గౌరవనీయుడు హేమంతకుమార్ బసు. ఆయన గొప్ప దేశభక్తుడు, అనుపమ త్యాగశీలి. కలలోనైనా ఎవ్వరికి అపకారం తలపెట్టని కారుణ్యమూర్తి. అలాటి మహావ్యక్తిని పట్టపగలు — నడివీధిలో — పదిమందితో మాట్లాడుతుండగా హత్యచేయడం జరిగిందంటే, అంతటంత ఘోరమైన, రాక్షసమైన, పైశాచికమైన చర్యను ఊహించగలమా? దేశభక్తికి ప్రతీక అయిన ఈ 76 సంవత్సరాల వృద్ధ ప్రజానాయకుని హత్యతో దేశభక్తి బలిగొనబడిందని చెప్పడం అత్యుక్తి కాదు.

ఒక్క దేశభక్తి మాత్రమే కాదు— ఈ ఎన్నికలలో విజ్ఞత కూడా బలి అయిపోతున్నది.

కొన్ని సిద్ధాంతాలలో, కొన్ని ఆశయాలలో కొందరికి విశ్వాసం లేకపోవడంలో తప్పు లేదు. కాని, తమకు బొత్తిగా విశ్వాసంలేని సిద్ధాంతాలలోను, తమకు పూర్తిగా నమ్మకంలేని ఆశయాలలోను అచంచల విశ్వాసం వున్నట్టు అసత్యాలు చెప్పడం జరుగుతున్నది. కాగా, "సత్యంవద" అని ప్రవచించిన దేశంలో "సత్యంవధ" మాత్రమే జరుగుతున్నది.

ఈ మధ్యంతరపు ఎన్నికలలో నెక్యులరిజం కూడా బలి అయిపోతున్నది. నెక్యులరిజంపట్ల నమ్మకంలేని వారు, దాని మౌలిక లక్షణాలనే గౌరవించలేనివారు, ఒక ప్రక్క నెక్యులరిస్టు సిద్ధాంతాన్ని వీలైనన్ని విధాల, చేతనైనంత బలంగా నేలరాచివేయడానికి ప్రయత్నిస్తూ, మరొక వంక తాము నిజమైన నెక్యులరిస్టులమని చెప్పుకుంటూ ఓట్లను అర్థిస్తున్నారు.

ఇదేవిధంగా సోషలిజంపట్ల లవలేశంగానైనా విశ్వాసం లేనివారు, అది తమ స్వప్రయోజనాలకు పూర్తిగా విరుద్ధమైనదని దాన్ని అంతరంగంలో ఎంతగానో ద్వేషించేవారు, దానికి నిర్వచనమే తెలియనివారు, అదే తమ పరమావధి అయినట్టు, దానికోసమే తాము జన్మించినట్టు శ్రీరంగనీతులు చెబుతున్నారు. వీరిద్వారా సోషలిజం బలి అయిపోతున్నది.

స్వేచ్ఛగా, నిర్భయంగా, ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటింగు హక్కును వినియోగించుకొనడం ప్రజాస్వామ్యం ప్రసాదించే ప్రప్రథమమైన హక్కు. కాని, ఈ హక్కును ఓటర్లు ఉపయోగించుకోకుండా చేయడానికి అధికార దుర్వినియోగం జరుగుతున్న సందర్భాలు ఈనాడు ఎన్నెన్ని కానరావడంలేదు? ధనప్రలోభం, రకరకాల సౌకర్యాల వ్యామోహం కల్పి చడం జరుగుతున్నది. ఇందువల్ల ప్రజాస్వామ్యం బలిఅయిపోతున్నది.

మన నైతికపు విలువలను ఇంతగా, ఇన్ని విధాల బలిగొంటున్న ఈ మధ్యంతరం ఎన్నికల సందర్భంలో ప్రజలు సముచితమైన నిర్ణయాలు చేయలేక పోయినట్టయితే, రేపు మన దేశ భవిష్యత్తే బలి కాగలదు.

స్థానం నరు

మొన్న తెనాలిలో 69 వ ఏట కాలధర్మం చెందిన స్థానం వారు తెలుగు నాటక రంగంలో అద్వితీయమైన స్థానం సంపాదించారు.

ఇదివరలో నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించడానికి స్త్రీలు ఎంతమాత్రం ఇచ్ఛగించే వారు కాదు అలాంటి పరిస్థితిలో స్థానం నరసింహారావుగారు, ఉప్పులూరి సంజీవరావుగారు, ముప్పిడి జగ్గరాజుగారు మొదలైనవారు స్త్రీ పాత్ర ధారణకు ముందుకువచ్చి, తెలుగు నాటక రంగం పురోభివృద్ధికి దోహదం చేశారు. వీరిలో అగ్రస్థానం నిస్సందేహంగా స్థానం వారిదే.

ఆ నడక, ఆ కులుకు, ఆ పలుకు, ఆ వయ్యారం, ఆ హొయలు— స్త్రీలు కూడా అసూయపడ దగినంతటి స్త్రీత్వం ఆయన నటనలో తొలుకాడేది. "శ్రీకృష్ణ తులాభారం"లో సత్యభామగా ఆయన ప్రదర్శించిన హావభావాలు, "మంత్రిని మోగలు సామ్రాజ్యంబు నీకిపుడెఱ్ఱింతుదాన" అంటూ "రోషనార"లో రోషనారగా ఆయన ప్రదర్శించిన మధుర ప్రేమ, "సారంగధర"లో చిత్రాంగిగా ఆయన చూపిన చిద్విలాసాలు ప్రేక్షకుల మనోవీథులలో ఇప్పటికీ మెదలడం మరపురాని ఆయన నటనా ప్రతిభకు మచ్చుతునకలు.

నటుడుగా ఆయన పొందని గౌరవం లేదు. తెలుగునాట "పద్మశ్రీ" బిరుదు పొందిన తొలి నటుడు ఆయనే. మరి ఎన్నో బిరుదులు, సన్మానాలు పొందారు ఆంధ్ర నాటక కళా ప్రాభవాన్ని ఆయన రాష్ట్రేతర ప్రాంతాలకు కూడా వ్యాప్తంచేశారు. ఆంధ్రనాటక రంగానికి ఇప్పటి రూపురేఖలు దిద్దిన వారిలో ఆయన ప్రముఖులు. ఆయన కుటుంబానికి మా హృదయపూర్వకమైన సానుభూతి.

మద్రాసు-కలకత్తా విమానాల రద్దు

కలకత్తా, ఫిబ్రవరి 22—

బంద్‌మూలంగా మద్రాసు - కలకత్తాల మధ్య ప్రయాణించే విమానాలను ఇండియన్ ఎయిర్ లైన్స్ రద్దుచేసింది.

హుగ్లీ జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలలో బంద్ ప్రశాంతంగా జరిగింది.

హౌరా జిల్లాలోని పారిశ్రామిక వాడలలో కూడా అన్ని సంస్థలు మూసివేశారు. బంద్ ప్రశాంతంగా జరిగింది.

బెహాలీ విమాన స్థావరం వద్ద ఘటన సందర్భంగా ఇప్పటికి ఏడుగురిని అరెస్టు చేశారు.

ప్రభుత్వ సచివాలయం చుట్టూ వంద మీటర్లలోపల అయిదుగురికంటే ఎక్కువ మంది గుమికూడరాదని త్రివేంద్రం జిల్లా కలెక్టర్ జారీ చేసిన నిషేధపుటుత్తరువులను ఫిబ్రవరి 21 వ తేదీ నుంచి ఉపసంహరించుకున్నట్టు త్రివేంద్రం వార్త.

ఇందిరా గాంధి సోషలిజం స్వభావ స్వరూపాలు

అయిదవ లోకసభ నిర్మాణానికి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ తేదీ సమీపించేకొలది ఎన్నికల ప్రచారం ముమ్మరమవుతున్నది. అభ్యర్థుల తరఫున వారికి సంబంధించిన కేంద్ర నాయకులు మొదలు గ్రామ స్థాయి కార్యకర్తల వరకు తలమునకగా ప్రచారంలో నిమగ్నులయ్యారు.

ఈసారి ప్రత్యేకత-ఎన్నికలపరిణామాలు రాజకీయ పార్టీల మనుగడకంటె అందుకు సంబంధించిన అగ్రనాయకుల మనుగడకు జీవన్మరణ సమస్యగా పరిగణించబడుతున్నవి. అందుచేత రాజకీయ పార్టీల మధ్య కొన్ని సర్దుబాట్లు, పొత్తులు కుదుర్చుకోవడం వలన పోటీలు చాలా వరకు పరిమితంగా జరుగుతున్నాయి.

అగ్రనాయకులమధ్య ఏర్పడిన అధికార తగాయిదా చినికి చినికి చివరకు వెనుకతోపునుగా మారి రాజకీయ రంగంలో వింతపరిణామాలను తెచ్చింది. తత్ఫలితంగా దేశంలో రాజకీయ సంక్షోభం ఏర్పడినది.

పార్టీ నాయకులపట్ల అంధవిశ్వాసం, కులాభిమానం, స్థానిక వత్తిడి, తాత్కాలిక ఫలాపేక్ష పెరిగిపోతున్నాయి. ప్రజలను ఆవరించిన ఈ నిర్లిప్తత ప్రజాస్వామిక వ్యవస్థ నానాటికి ప్రక్రమార్గంలో పయనించడానికి దోహదం చేస్తున్నది.

అనారోగ్య వాతావరణంలో లోకసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ అనారోగ్యానికి కారణం రాజకీయ పార్టీల దైన్య స్థితివినా మరేమీకాదు.

ఓటర్లు పార్టీ అభిమాన కోణాలనుంచికాక అభ్యర్థుల వ్యక్తిగత అర్హతలను విజ్ఞతతో గమనించి, పరిశీలించి, నిర్ణయించి ఓటు వేయవలసిన ఆవశ్యకత కూడా ఏర్పడింది.

విద్యావిధులు, పరిపాలనాదక్షత కలిగిన నిపుణులు, అంతరుమించిన శీలసంపన్నులు, లంచగొండితనానికి, అశ్రిత పక్షపాతానికి అపరిచితులు, చిత్తశుద్ధి కలిగిన మేధావులు, ప్రత్యర్థులు కూడా మెచ్చదగిన అనుపమానమైన నిరాడంబరులను ఈసారి ఎన్నుకోవలసివున్నది.

నిమ్నజాతి, తదితర వెనుకబడిన ఓటర్ల అత్యధిక సంఖ్యలో వున్నారు. వీరు అర్థికంగా పేదవారయినప్పటికీ, వారి ఓట్లు చాలా విలువైనవి. ఎన్నిక జయాపజయాలను నిర్ణయించడంలో వీరి పాత్ర అధికమయినది. అధిక సంఖ్యాకులుగావున్న నిరుపేదలు భారతదేశీయ రాజకీయ పార్టీలకు జీవగర్రలు,

ఈ ప్రజలు అన్ని పార్టీల ఉమ్మడిసొత్తు. ప్రజాస్వామిక వ్యవస్థలో సంఖ్యా బలం కలిగిన పేదల ప్రయోజనం పేదలే కాలక్రమంలో గుర్తించుకోవడంతో రాజకీయ పార్టీలలో, సిద్ధాంత స్వరూపాలలో మార్పులు వస్తాయి.

అధికార కాంగ్రెసు తరఫున ఇందిరా కాంగ్రెసు పార్టీవారు పేదల యోగక్షేమమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని తమ ఎన్నికల ప్రణాళికలో చెబుతున్నారు. "ప్రధాని సోషలిజం" సిద్ధాంతాలు పేద ప్రజలను కొంతవరకు భ్రమలో పెట్టినట్టు భావించవచ్చు. ఆ పారవశ్యం ప్రజలందరు ధనవంతులుగా, ధనవంతులు సయితం సామాన్యప్రజలుగా కనబడుతున్నది.ఇది అత్యంతవిషాదకరమైన విషయం.

అభ్యర్థుల నిజానిజాలను, నిజాయితీని గుర్తించకగ్రుడ్డితనంగా ఓట్లు వేయడం మంచిదికాదు. అది కేవలం అవివేకం. కుక్క నినాదాలు పేదలు మొదటినుంచి బలిఅవుతూ ఉత్తుత్తి అభ్యర్థులనుకూడా బలిచేస్తున్నారు.

ఎప్పటికప్పుడు అధికార పార్టీ అధికారాన్ని కాపాడుకొనడానికి భారీఎత్తున ఎన్నికల ప్రణాళికను రూపొందించడం దానికి ఊతంగా శ్రవణానందకరమైన నినాదాలను ఊపరగొట్టడం, నేత్రపర్వంగా ప్రచారంచేయడం, తాత్కాలికఫలాపేక్షలను చూపడం సంప్రదాయకంగా వస్తున్నది.

పేదలను మోసం చేయడంలో అధికార పార్టీకి వున్నంత అవకాశం మరెవ్వరికి లేదు.

శ్రీమతి ఇందిరాగాంధి శిబిరంలో వున్నవారందరు ఆమెకు అత్యంత విశ్వాసపాత్రులుగా వుంటారని నమ్మడానికివీలులేదు.వారిఅవసరాలకొలదిఆమెవెనుక వున్నారు. అవసరం అనుకొంటే ఆమెను సట్టెట ముంచడానికి కూడా వీరు వెనుదీయరు. ఆమె చెప్పేదంతా నిజమైన సోషలిజమే అయితే, ఆమె వెనుక వున్న ధనవంతులు, వాప్యాదులు అధికార కాంగ్రెసుకు తీవ్రమైన ప్రత్యర్థులుగా తయారయ్యేవారు. అప్పుడు దేశంలో వున్న కార్మికులకు ఆమె తిరుగులేని నాయకురాలై వుండేది.

ఆమె శిబిరంలోవున్న ఏ ఒక్కరు చివరకు హరిజన ప్రతినిధులలో సహా-సంస్థా కాంగ్రెసుకు నాయకులుగావున్న శ్రీ కామరాజ్‌కంటె అభ్యుదయకాములు కారనే విషయాన్ని గుర్తించాలి.

అధికార కాంగ్రెసే నిజమైన అభ్యుదయ పార్టీ అని, దానిని ఎదిరించే ప్రత్యర్థులందరు అభివృద్ధి నిరోధకులని భావించడం సమంజసం కాదు. ఇందిరాగాంధిమీద వున్న అభిమానం పరిమితం చేసుకొనవలసివున్నది.

ఒకప్రక్క ఒక అభ్యర్థి అర్హుడుకాదని చెబుతూ, రెండవ అభ్యర్థి అర్హతను అభినందిస్తూ, అయినా పార్టీ దృష్ట్యా అనర్హుడైన అభ్యర్థికే ఓట్లు చేయగల మనేవారు కొందరున్నారు. ఇదెంత హాస్యాస్పదమైన విషయమో అర్థం చేసుకోవచ్చు

ఉత్తముడయిన అభ్యర్థిని గెలిపించడం, అది ఆ అభ్యర్థికి ఎంత గౌరవమో, నియోజకవర్గానికి కూడా అంతే గౌరవం.

ధనిక, పేద అనే ద్వేషభావంతో విషయపరిశీలన చేయవద్దు. అధికార పార్టీపట్ల వున్న అత్యాశలను విడనాడవలసిన సమయం ఆసన్నమయినది.

—శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ.

శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ నిరశనదీక్ష విరమణ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 22—మూడు రోజులుగా నిరసనదీక్ష కొనసాగిస్తున్న ప్రముఖ గుజరాత్ నాయకుడు శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ నేటి ఉదయం నిరాహారదీక్ష విరమించారు. ఎన్నికల ప్రచారం శాంతియుతంగా వుండాలని కోరుతూ ఆయన నిరాహారదీక్ష ప్రారంభించారు.

తన 80 వ జన్మదినోత్సవమైన నేడు, తనకు శుభాకాంక్షలను తెలపడానికి వచ్చిన వారిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. తరువాత, చాంపురాకు శ్రీ యాజ్ఞిక్‌పాద యాత్ర ప్రారంభించారు.

పెక్కు కార్మిక ప్రాంతాలను సందర్శించిన తరువాత, ప్రజల వైఖరిలో చెప్పుకోదగిన మార్పు వచ్చిందని ఆయన చెప్పారు.

స్టాండర్డు మోటార్ ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభం

మద్రాసు, ఫిబ్రవరి 22— ఇక్కడకు సమీపంలో వున్న వండలూర్ వద్ద వున్న స్టాండర్డు మోటార్ ఫ్యాక్టరీని నేడు తిరిగి తెరిచారు. ఆర్థిక కారణాలవల్ల ఈ ఫ్యాక్టరీని తొమ్మిది నెలల క్రితం మూసివేశారు.

"శాంతి భద్రతల రక్షణకు సైన్యం సహాయం కావాలి"

రాష్ట్రపతికి సైదాపేటనుంచి శ్రీ కరుణానిధితో పోటీచేస్తున్న పాతకాంగ్రెసు అభ్యర్థి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 22—

స్వేచ్ఛగాను, న్యాయంగాను ఎన్నికలు జరగడానికి వీలుగా తమ నియోజక వర్గంలో సైన్యాన్ని అట్టిపెట్టవలసిందని సైదాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో పోటీ చేస్తున్న ప్రతిపక్షం కాంగ్రెసు అభ్యర్థి, విద్యార్థి నాయకుడు శ్రీ ఎస్. రామలింగం కోరారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి నేడు పంపించిన టెలిగ్రామ్‌లో శ్రీరామలింగం ఈ విజ్ఞప్తి చేశారు. తన నియోజకవర్గంలో పరిస్థితి అదుపులోలేకుండా పోతున్నదని, డి.ఎం.కె.కు చెందినవారు విద్యార్థులపైన, కార్మికులపైన అనవసరంగా దౌర్జన్య చర్యలు జరుపుతున్నారని ఆయన ఆ టెలిగ్రామ్‌లో ఆరోపించారు.

టెలిగ్రామ్ కాపీలను చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్ వర్మకు, గవర్నరు సర్దార్ ఉజ్జల్ సింగ్‌కు కూడా పంపించారు.

అధికారంలో వున్న పార్టీ జోక్యం చేసుకోవడంవల్ల పోలీసులు సమర్థంగా పనిచేయడం లేదని శ్రీ రామలింగం ఆ టెలిగ్రామ్‌లో తెలియజేశారు.

ఆ నియోజకవర్గంలో శాంతి, భద్రతల పరిస్థితి, పశ్చిమ బెంగాల్‌లోని పరిస్థితి రూపం తీసుకునే విధంగా వుందని, అందువల్ల, తక్షణం జోక్యం కలిగించుకుని, ఎన్నికలు న్యాయంగాను, స్వేచ్ఛగాను జరగడానికి సైన్యాన్ని పంపించవలసిందని శ్రీ రామలింగం ఆ టెలిగ్రామ్‌లో రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

డి. ఎం. కె., జనసంఘం కార్యకర్తలపై కేసులు

నిన్న ఇక్కడ జరిగిన సంఘర్షణల సందర్భంగా డి. ఎం. కె. కార్యకర్తలపైన ఒకటి, జనసంఘం కార్యకర్తలపైన ఒకటి మొత్తం రెండు కేసులను పోలీసులు పెట్టారు. ఆ సంఘర్షణలో సుమారు పన్నాలుగుమంది గాయపడ్డారు.

ఈ సందర్భంగా 17 మంది జనసంఘం కార్యకర్తలను అరెస్టుచేశారు. ఇంతవరకు డి. ఎం. కె. కార్యకర్తలను ఎవరినీ అరెస్టు చేయలేదు.

డి. ఎం. కె. కార్యకర్తలపై కేసు విషయంలో దర్యాప్తు జరుగుతున్నదని పోలీసు కమిషనర్ శ్రీ పి. కుప్పుస్వామి విలేకరులకు తెలియజేశారు.

"వాగ్దానాల అమలులో డి.ఎం.కె. వైఫల్యం"

"తుగ్లక్" పత్రిక సంపాదకుని విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 22-1967ఎన్నికలలో తాను డి.ఎం.కె.కు అనుకూలంగా ప్రచారం చేశానని, కాని,అధికారంలోవున్న డి.ఎం.కె. తన వాగ్దానాలను అమలుపరచడంలో విఫలమైనదని, అందువల్ల తాను ప్రతిపక్షం కాంగ్రెసును బలపర్చడానికి నిర్ణయించుకున్నానని తమిళ పత్రిక "తుగ్లక్" సంపాదకుడు శ్రీ "చో" నిన్న ఇక్కడ మెరీనా బీచ్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పాడు.

అధికారంలో కొనసాగాలనే కోర్కెతో డి. ఎం. కె. అనేక అవాంఛనీయ పద్ధతులను అనుసరిస్తున్నదని, ముఖ్యమంత్రి పోటీ చేస్తున్న సైదాపేట నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య పెరగడం పరిశీలించవలసిన విషయమని ఆయన చెప్పారు.

కంచికామకోటి పీఠాధిపతి విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 22—తమ ప్రసంగాలలోగాని, వ్రాతలలోగాని తన పేరును ఉపయోగించవలదని కంచికామకోటి పీఠాధిపతి శ్రీ శంకరాచార్య రాజకీయ నాయకులకు విజ్ఞప్తిచేశారు.

డి. ఎం. కె. కార్యకర్తలచే పాత కాంగ్రెసు పెండాల్‌కు నిప్పు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 22— ఇక్కడకు సుమారు 18 మైళ్ళ దూరంలో వున్న పెట్టుపాలయం సమీపంలో వున్న శిబిరమునైన పద్ద పాత కాంగ్రెసు అభిమానులు ఏర్పాటుచేసిన పెండాల్‌కు నిన్న డి. ఎం. కె. కార్యకర్తలు నిప్పుపెట్టారని కోయంబత్తూరు పట్టణ పాత కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ పి. ఎం. మరియప్పన్ నిన్న ఫిర్యాదు చేశారు.

నేరస్తులను శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి పంపించిన టెలిగ్రామ్‌లో ఆయన ఈ విజ్ఞప్తిచేశారు.

ఫిబ్రవరి 24 న "కోయంబత్తూరు బంద్"

కోయంబత్తూరు, ఫిబ్రవరి 22 వచ్చే 24వ తేదీన కోయంబత్తూరు బంద్‌కు పిలుపు ఇవ్వాలని కోయంబత్తూరు జిల్లా హిందూ దేవాలయాల రక్షణ కమిటీ నిన్న ఇక్కడ నిర్ణయించింది.

జనవరి 24 వ తేదీన సేలంలో జరిగిన అశ్లీల, మత వ్యతిరేక ప్రదర్శనకు నిరసనగా ఈ బంద్ జరపాలని నిర్ణయించారు.

ప్రత్యేక రాష్ట్రం కోర్కెపై ప్రజాభిప్రాయ సేకరణ

ఆ లక్ష్యంతోనే ఎన్నికలలో పోటీచేస్తున్నట్టు తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 22—

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలో తాము అభివృద్ధికర దృక్పథంతో వ్యవహరిస్తామని, జాతీయస్థాయిలో అభివృద్ధికర విధానాలన్నింటికి తమ మద్దతు ఉంటుందని ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి నేడిక్కడ చెప్పారు

పూర్వపు హైదరాబాద్ ప్రభుత్వం భూ సంస్కరణల విషయంలోను, కౌలుదార్లకు రక్షణ కల్పించడంలోను చాల అభివృద్ధికర చర్యలను తీసుకున్నదని, ఆంధ్ర ప్రాంతంలో అటువంటి చర్యలు తీసుకోలేదని డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు.

ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన ఈ విషయం చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రం కావాలన్న తమ స్పష్టమైన లక్ష్యాన్ని తెలియజేయడానికి, ఈ దశలో ఆ లక్ష్య సాధనకు తమ దృఢదీక్షను "ప్రత్యేక తెలంగాణా కోసం, దాని సాధన కోసం నిలబడ్డాం" అన్న ఒక వాక్యంతో కూడిన సమితి ఎన్నికల ప్రణాళిక తెలియజేస్తుందని డాక్టర్ రెడ్డి చెప్పారు. తెలంగాణా ఉద్యమపు ప్రస్తుత దశలో వివరాలలోకి పోయే సమస్య తలెత్తదని ఆయన అన్నారు.

మధ్యంతరం ఎన్నికలను ప్రత్యేక తెలంగాణా కోర్కెపై ప్రజాభిప్రాయం తెలుసుకోడానికి ఒక అవకాశంగా తీసుకున్నామని, మొత్తం ప్రచారం ఉద్యమంలో ఇంకొక దశ అని శ్రీ రెడ్డి చెప్పారు.

ఆ ప్రాంతంలోని 14 స్థానాలను తాము గెలుచుకుంటామన్న విశ్వాసాన్ని ప్రజాసమితి అధ్యక్షుడు పునరుద్ఘాటించారు.

బలహీనమైన స్థానాలు ఏవైనా ఉన్నాయా అని అడిగిన ప్రశ్నకు, వనరుల లోంప తప్ప వేరు ఏమీ లేదని, అయితే, ప్రజలు, దేవుడు తమ పక్షం ఉన్నారని ఆయన వాగ్దానించారు.

చిన్న రాష్ట్రాలవల్ల లాభాలు

చిన్న రాష్ట్రాలు వల్ల ఉపయోగాలను వివరిస్తూ, చిన్న రాష్ట్రాలలో పరిపాలన సమర్థవంతంగా వుంటుందని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఎక్కువ మంది ప్రజలను సమీకరించడానికి, ప్రజలు ఎక్కువ లాభాలు పొందడానికి వీలుకలుగుతుందని ఆయన తెలియజేశారు.

నేటి నుంచి ఎన్నికలు అయిపోయే వరకు పాఠశాలలను, కళాశాలలను బహిష్కరించాలని విద్యార్థుల సంఘటన చేసిన నిర్ణయాన్ని ప్రస్తావించి, విద్యార్థులు ఈ విషయాలలో పాల్గొనకూడదని తాను భావిస్తున్నానని, అయినప్పటికీ, వారి నిర్ణయం పట్ల హర్షం వెలిబుచ్చుతున్నానన్నారు ఎన్నికలప్రచారాన్ని శాంతియుతంగా కొనసాగించాలని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు. ఏ సభలోనైనా విద్యార్థులు అల్లరిచేయడానికి తాను వ్యతిరేకమని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ చెన్నారెడ్డి చెప్పారు.

మెదక్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో ప్రజా సమితి కార్యకర్తలు వ్రాసిన, "తెలంగాణా మాదేరా, తొంగి పొరా ఆంధ్రుడా" అన్న నినాదాన్ని ఒక బిలేకరి డాక్టర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి, ఆ నినాదం సమితి దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందా అని ప్రశ్నించగా, ఆంధ్ర పాలకులు పెత్తనాన్ని, వారి విజయగర్వం వైఖరిని అంతం కావాలని తాము కోరుతున్నామని డాక్టర్ రెడ్డి వివరించారు. కాని ఇతర భాషావర్గాల వారి మాదిరిగానే ఆ ప్రాంతంలో స్థిరపడిన ఆంధ్రులను గౌరవిస్తామని ఆయన చెప్పారు.

మరి ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, సికిందరాబాద్ నియోజకవర్గంలో ప్రత్యేకవాదులు ఎక్కువ మంది పోటీచేస్తుండడం వల్ల కొంచెం కష్టంగానే ఉంటుందని అంగీకరించి, అయినా, అందువల్ల పెద్దతేడా ఏమీ ఉండదని ఆయన చెప్పారు. "కాస్త్రీ వసరులు ఉన్నవారు, ఎక్కువ వసరులు కలవారు పోటీలో ఉన్నారు. అందువల్ల ఎక్కువకష్టం ఉంటుంది" అని ఆయన అన్నారు. ఎస్. ఎస్. పి. అభ్యర్థి శ్రీ బద్రి విశాల్ పిట్టిని దృష్టిలో ఉంచుకుని ఆయన ఈ విషయం చెప్పారు.

ఒకే వేదికనుంచి ప్రత్యర్థి పార్టీల అభ్యర్థుల ప్రసంగాలు

సేలం, ఫిబ్రవరి 22— ఎన్నికలలో పోటీచేస్తున్న ప్రత్యర్థి రాజకీయ పార్టీల అభ్యర్థులు నిన్న ఇక్కడ ఒకే వేదికనుంచి ప్రసంగించారు.

సేలం రెండు అసెంబ్లీ నియోజకవర్గాలలోను, పార్లమెంటరీ నియోజకవర్గంలోను పోటీ చేస్తున్న అభ్యర్థులను పరిచయం చేయడానికి సేలం జూనియర్ ఛాంబర్ ఈ సభను ఏర్పాటుచేసింది.

డి. యం. కె. నాయకత్వాన వున్న ప్రంటు అభ్యర్థులు, పాత కాంగ్రెసు, జనసంఘం అభ్యర్థులు ఆ సభలో ప్రసంగిస్తూ, తమ తమ పార్టీల ఎన్నికల ప్రణాళికను వివరించారు.

పొంగ్ అనుచోట ఒక కల్లు దుకాణం యజమానిని కల్లుగీత కార్మికుడు కత్తితో పొడిచి చంపినట్టు మలప్పురం వార్త.

పాక్ మంత్రిమండలి రద్దుకు ఖాన్ ఉత్తర్వు

మార్షల్ లాను పటిష్ఠం చేసేందుకు తీసుకున్న చర్య అని పరిశీలకుల వాఖ్య

రావల్పిండి, ఫిబ్రవరి 22—

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీయాహ్యాఖాన్ నేడు తన మంత్రిమండలిని రద్దు చేశారు. ఇందుకు ఆయన కారణాలు వివరించలేదు.

మొత్తం 11 మంది మంత్రులు పదవులు కోల్పోయారు.

ఇటీవల రాజకీయ పరిణామాలతో సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్తానీయులకుముందు పరిణామమేమిటో తెలియుచుంది వుంది.

"దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా"తాను నిర్ణయం తీసుకున్నానని మాత్రమే అధ్యక్షుని ప్రకటనలో వుంది.

మార్చి మూడవ తేదీన ఢాకాలో జరగవలసిన పాకిస్తాన్ జాతీయ శాసనసభను వాయిదావేసేందుకు ముందుజాగ్రత్తగా నైతిక శాసనాన్ని పటిష్ఠం చేసేందుకే ఈ ఉత్తర్వు జారీఅయినట్టు పరిశీలకులు భావిస్తున్నారు. ఎందుచేతనంటే, జాతీయశాసనసభ వాయిదా పడితే ముఖ్యంగా తూర్పు పాకిస్తాన్‌లో తీవ్రపరిణామాలు రావచ్చునని భావిస్తున్నారు.

పాకిస్తాన్‌లో తిరిగి పౌరపరిపాలనను ప్రవేశపెట్టేందుకు మార్చి మూడునాటి శాసనసభ సమావేశం నూతన రాజ్యాంగాన్ని రూపొందించవలసివుంది.

ప్రస్తుత పరిస్థితులలో శాసనసభ సమావేశానికి ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ అనుమతించుతారా అన్న విషయమై అనుమానాలున్నాయి.

నేడు ఎదుర్కొంటున్న సమస్యలలో ముఖ్యమైనవి— జాతీయ శాసనసభ సమావేశాన్ని బహిష్కరించాలని పశ్చిమ పాకిస్తాన్‌లోని పీపుల్స్ పార్టీ నిర్ణయించడం, తూర్పు పాకిస్తాన్‌లోని అవామీలీగ్ తూర్పు పాకిస్తాన్‌కు సంపూర్ణ ప్రతిపత్తి కావాలని కోరడమే.

వార్తలలోని వ్యక్తి

సత్యనారాయణ్ సిన్హా

సుదీర్ఘకాలం గుర్తించే సెంట్లు అంటే చెబికోసుకునే శ్రీ సత్యనారాయణ్‌సిన్హా మధ్యప్రదేశ్ గవర్నర్ కావడం విశేషం కాదుగాని, మొన్న పాట్నాలో ఆయనే స్వయంగా చెప్పుకున్నట్టు పాపులరాబ్దంపాటు పార్టీ చీఫ్‌విప్‌గాను, మంత్రిగాను పుండడంవిశేషమే. సాలాజర్,ప్రాంతానికి వంటి నియంత లసుమినహాయిస్తే విరామ మెరుగకుండా ఇంతకాలం మంత్రిగా పరిశ్రమించిన వారు ప్రముఖంలోనే లేరేమో!

శ్రీ సత్యనారాయణ సిన్హా మితభాషికింద లెక్క. చీఫ్ విప్‌గా ఆయన కాంగ్రెసు సభ్యులు తనపట్ల భయభక్తులతో వ్యవహరించేటట్టు చేయగలిగారు.

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ పూనికతో కేంద్రంలో స్థానాన్ని సంపాదించగలిగిన ఈయన నెహ్రూను వ్యతిరేకించి కూడా కేంద్రంలో ఇంతకాలం పుండగలగడం ఆయన ప్రత్యేకత అని చెప్పవచ్చు.

1949 లో కేంద్రంలో పార్లమెంటరీ వ్యవహారాల స్టేట్ మంత్రిగా నియమించబడిన శ్రీ సిన్హారు పుష్కరంపాటు ఆ హోదాలో వున్న తరువాత 1962 లో కాని ఆ శాఖకు "ఇండిపెండెంట్ చార్జ్" లభించలేదు. 1964 లో కాని పార్లమెంటరీ వ్యవహారాల శాఖకు క్యాబినెట్ మంత్రిగా ఆయనను నియమించడం జరగలేదు. 1966 లో శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాని అయినప్పుడు ఆమె లోకసభ సభ్యురాలు కానందున,శ్రీ సిన్హా అప్పట్లో లోకసభా నాయకుడుగా వ్యవహరించాడు.

1967 జనరల్ ఎన్నికల అనంతరమే శ్రీ సిన్హాను గవర్నర్ పదవిలో నియమించాలన్న వుద్దేశం శ్రీమతి గాంధికి కలిగింది కాని,పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా ఆయన అనుభవం కేంద్రానికి అవసరమని "రెండవ ఆలోచన" రావడంవల్ల ఆయనను ఈ సారి కేంద్రంలో పోర్టుఫోలియో లేని మంత్రిగా నియమించడం జరిగింది. 1967నవంబర్ నుంచి 1969 ఫిబ్రవరి వరకు ఆయన ఆరోగ్యశాఖను, అప్పటినుంచి ఇ

"బెంగాల్‌లో ఎన్నికల వాయిదా ఆలోచన లేదు"

ఎలక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ ప్రకటన

శాంతియుతంగా నిర్వహించేందుకు గట్టి చర్యలు గైకొనగలమని ప్రధాని హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ బసు హత్య అనంతరం పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలను వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ యోచించడంలేదని కమిషనర్ శ్రీ సేన్‌వర్మ నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్రం రాష్ట్రపతి పరిపాలనలో వున్నది కనుక ఆయన సలహాల ప్రకారమే ఈ విషయంగా బాధ్యతలను నిర్వర్తింపగలనని వివరించారు.

పశ్చిమ బెంగాల్ వెళ్ళాలని అనుకొంటున్నారా అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, తనకు ఢిల్లీలో పని వత్తిడి చాలా వుందని చెప్పారు.

అక్కడ ఎన్నికల ఏర్పాట్లు చూడడానికి డిప్యూటీ కమిషనర్ జాకబ్, కమిషన్‌కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. సేన్ పశ్చిమ బెంగాల్‌కే వున్నారని కమిషనర్ పేర్కొన్నాడు.

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు ఇదివరకే ఘోరంగా వున్నాయని, ఇదేమీ ఆకస్మిక పరిణామం కాదని శ్రీ సేన్‌వర్మ అన్నారు.

ప్రధాని ప్రకటన

హజారీబాద్, ఫిబ్రవరి 21— నిర్ణీత కార్యక్రమం ప్రకారం పశ్చిమ బెంగాల్‌లో శాంతియుతంగా ఎన్నికలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు గైకొనగలదని ప్రధాని శ్రీమతి ఇందిర నేడిక్కడ హామీ ఇచ్చారు.

ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, రాజకీయ నాయకులపై దాడులను, పశ్చిమ బెంగాల్‌లో ఓటర్లను భయభ్రాంతులుగా చేయడానికి జరుగుతున్న యత్నాలను ఖండించారు.

బెంగాల్‌లో ఎన్నికల వాయిదా సమస్య

తాము చర్చించలేదని రాష్ట్రపతి హోంశాఖ కార్యదర్శి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 21— ఫార్వర్డ్‌బ్లాక్ నాయకుడు శ్రీ హేమంత్ కుమార్ బసు హత్య తరువాత రాష్ట్రంలో పరిస్థితిని తట్టిలేపడానికి నిన్న గవర్నర్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నికల వాయిదా సమస్య ప్రస్తావనకు రాలేదని హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. సి. సేన్‌గుప్తా నేడిక్కడ చెప్పారు.

ఆ సమావేశానికి హాజరైన శ్రీ గుప్తా ఇంకా ఇలాఅన్నారు : "రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ గురించి మేము పునరాలోచించలేదు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను కాపాడడం రాష్ట్రప్రభుత్వం బాధ్యత. అందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నది.

"ఎన్నికల విషయంలో నిర్ణయం గైకొనవలసింది కేంద్రప్రభుత్వమే.

రాష్ట్రంలో ఎన్నికల్ల నిర్వహణ సమస్యను గురించి అధికారుల సమావేశం పునరాలోచించినట్టు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

ఎన్నికల వాయిదాకు రాజకీయపక్షాల వ్యతిరేకత

ఎన్నికలు వాయిదా వేయాలన్న ప్రతిపాదనను విభిన్న రాజకీయపక్షాలవారు వ్యతిరేకించారు. అయితే,శాంతిభద్రతలను కాపాడడానికి తక్షణచర్యలు గైకొనాలని వారు కోరారు.

మార్క్సిస్టు నాయకుడు శ్రీ జ్యోతిబసు ఒక ప్రకటన చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్టు ప్రతి ఒక్కరూ చూడాలని అన్నారు. ఎన్నికైన ప్రజా ప్రభుత్వం లేకపోతే పరిపాలన సాఫీగా జరగదని ఆయన చెప్పారు.

ఎన్నికలు మామూలుగా జరగాలని, దౌర్జన్య చర్యలను అరికట్టడానికి తగు చర్యలు గైకొనాలని కొత్త కాంగ్రెసు పి.సి. సి. అధ్యక్షుడు శ్రీ బిజయ్‌సింగ్ నహర్ చెప్పారు. తమ పార్టీ ఎన్నికలకు సిద్ధంగా వున్నదని పాత కాంగ్రెసు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ ప్రతాప్‌చంద్రసుందర్ పేర్కొన్నాడు.

ఎన్నికలు వాయిదా వేయవాదని యునైటెడ్ లెఫ్ట్ డెమొక్రాటిక్ ఫ్రంట్ కూడా కోరింది.

పశ్చిమ ఆసియాలో శాంతి సాధన

ఈజిప్టు వైఖరిపట్ల ఇజ్రాయెల్ హర్షం

జెరూసలెం, ఫిబ్రవరి 21— పశ్చిమ ఆసియాలో శాంతి ఒప్పందానికి అరబ్ రిపబ్లిక్ సంసిద్ధంగా వున్నట్టు వచ్చిన వార్తల పట్ల ఇజ్రాయెల్ హర్షం వెలిబుచ్చుతూ, అన్ని సమస్యలపై సంప్రతింపులకు తన అంగీకారాన్ని తెలిపింది.

ఇజ్రాయెల్ మంత్రివర్గం నేడు నాల్గు గంటలపాటు సమావేశం జరిపిన తరువాత ఈ ప్రకటన వెలువడింది.

పశ్చిమ ఆసియాలో శాంతి స్థాపనకు అరబ్ రిపబ్లిక్ సిద్ధంగా వున్నదని. అయితే ఆక్రమిత అరబ్ టూ భాగంనుంచి ఇజ్రాయెల్ ఉపసంహరించుకొనాలని కోరుతున్నదని వచ్చిన వార్తలను మంత్రివర్గం చర్చించింది.

పశ్చిమ ఆసియా పరిస్థితులపై అమెరికా ఆలోచనా ధోరణిని గురించి తెలుసుకొనడానికి వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబారి మేజర్ జనరల్ ఇట్‌జూక్ రబిన్‌ను పిలిపించారు.

పరిహద్దుల సమస్యపై రెండు దేశాల మధ్య విభేదాలు కలవని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రాజస్థాన్ శాసనసభ్యుని మృతి

జైపూర్, ఫిబ్రవరి 21— రాజస్థాన్ జనసంఘం శాసనసభ్యుడు డాక్టర్ ఓమ్‌దత్తా ఢాటి నిన్న సాయంత్రం హృద్రోగంవల్ల మరణించారు.

ఆయన వయస్సు 65 సంవత్సరాలు.

హిందూ దేవాలయాలలో హిందూయేతరుల ప్రవేశానికి అనుమతి నిస్తూ తమిళనాడు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు అమలును రెండువారాల వరకు నిలుపుదల చేయాలని హైకోర్టు ఆదేశించినట్టు మద్రాసువార్త.

ఇ. ఎస్. ఐ. డాక్టర్ల ఫీజు పెంచకపోతే ప్రత్యక్ష చర్య

—కేంద్ర ప్రభుత్వానికి అల్టిమేటమ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

ఇ. ఎస్. ఐ డాక్టర్లకు మొత్తంగా చెల్లించే కాపిటేషన్ ఫీజును పెంచాలన్న విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోతే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ "ప్రత్యక్ష చర్యకు" ఉపక్రమించగలదని సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎ. కె. ఎస్, సిన్హా నిన్న ఇక్కడ ఒక విలేకరుల సమావేశంలో హెచ్చరించారు.

కాపిటేషన్ ఫీజును 17-50 నుంచి 20 రూపాయలకు పెంచాలని కేంద్రం నిర్ణయించినట్టు కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య శుక్రవారంనాడు చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, ప్రభుత్వం పెంచిన మొత్తం తమ సూచనకన్న చాలా తక్కువగా వున్నదికనుక ప్రభుత్వ ప్రతిపాదనలు ఆమోదించబోవనికూడా డాక్టర్ సిన్హా చెప్పారు.

దుర్లైస్టాటు కమిటీ సిఫారసులప్రకారం కాపిటేషన్ ఫీజును 30 రూపాయలకు పెంచాలని తమ సంఘం కోరినట్టు ఆయన వివరించారు.

ఇ. ఎస్. ఐ. వైద్య సదుపాయాలలోగల లోపాలకు కారణం కాపిటేషన్‌ఫీజు యదార్థ పరిస్థితులకన్న చాలా తక్కువగా వుంటమే నని అన్నారు.

ప్రత్యక్షచర్య ఎలావుంటుందని అడుగగా, ఇ. ఎస్. ఐ. సర్వీసుకు రాజీనామాలు ఇవ్వవలసిందిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లను కోరగలదని, ఒకటి రెండు రోజుల లాంఛనప్రాయమైన నమ్మె జరుపవలసిందిగా కూడా అసోసియేషన్ సభ్యులను కోరగలదని కూడా డాక్టర్ సిన్హా ప్రకటించారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో 65 వేలమంది సభ్యులు దేశవ్యాప్తంగా వున్నారు.

పాట్నా హైకోర్టు తీర్పు దృష్ట్యా పాట్నా యూనివర్సిటీ ఇచ్చిన ఎం. బి. బి. ఎస్. డిగ్రీ గుర్తింపును రద్దుచేయాలంటూ భారతీయ వైద్యమండలి చేసిన సిఫారసుపై వ్యాఖ్యానించడానికి అయన నిరాకరించారు.

అయితే,వైద్య విద్యాప్రమాణాలన్నింటిని నిలబెట్టవలసిన అవశ్యకతను డాక్టర్ సిన్హా వక్కాణించారు.

వైద్యుల వైద్యవృత్తి హక్కులను, లాభ క్షేమాలను పరిరక్షించడానికిగాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్మిక సంఘంవలె వ్యవహరించగలదని కూడా అయన చెప్పారు.

పశ్చిమ పాకిస్తాన్ నాయకుల సూచనకు అవామీలీగ్ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— తమ అసంతృప్తి కార్యక్రమంలో మార్పుచేయాలన్న పశ్చిమ పాకిస్తాన్ నాయకుల వాదనను అవామీలీగ్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ నేడు త్రోసిపుచ్చారు.

కొద్దిమంది పశ్చిమ పాకిస్తాన్ నాయకులు అవరోధాలు కల్పిస్తున్నారని ఆయన అన్నారు. అయితే ఆయన వారిపేర్లు చెప్పలేదు.

భుట్టో ప్రతిపాదనకు పీపుల్స్ పార్టీ ఆమోదం

మార్చి 3 వ తేదీన ప్రారంభం కానున్న నేషనల్ అసెంబ్లీ సమావేశాన్ని బహిష్కరించాలన్న పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు శ్రీ భుట్టో ప్రతిపాదనకు ఆ పార్టీకి చెందిన లెజిస్లేటర్లు ఆమోదించారు. అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి కూడా వారు తమ సంసిద్ధతను తెలియజేశారు.

అలహాబాద్‌లో అల్లర్లు: కర్ఫ్యూ ఉత్తరువు అమలు

ఎన్నికలలో భిన్నవర్గాల మధ్య కొట్లాటలు: పెక్కుచోట్ల గృహదహనాలు, దోపిడీలు

అలహాబాద్, ఫిబ్రవరి 22—

అలహాబాద్‌లో నేడు అల్లర్లు చెలరేగగా నగరంలోని అధిక భాగంలో ఇరవై గంటల గడువుతో కర్ఫ్యూను విధించారు. ఉదయం 11-30 గంటలకు కర్ఫ్యూ అమలులోకి వచ్చింది.

లోకసభ సీటుకు పోటీచేస్తున్న భిన్న అభ్యర్థుల అభిమానుల మధ్య కొట్లాట జరిగింది. దానితో ఉద్రిక్తత ఏర్పడింది. నగరంలో పెక్కుచోట్ల గృహదహనాలు జరిగినట్టు కూడా వార్తలు అందాయి.

మధ్యాహ్నంలోగా విభిన్న వర్గాలకు చెందిన దాదాపు 25 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసు సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. పి. గోవిల్ కోపోద్రిక్తమైన సమూహాన్ని చెదరగొట్టడానికి పెక్కుసార్లు గాలిలోకి కాల్పులు జరిపారు.

రాళ్ళు దుప్పటా కొందరు పోలీసులతో సహా పెక్కుమంది గాయపడ్డారు.

నగరం మధ్య ప్రాంతంలోవున్న రెండు దుకాణాలకు నిప్పుపెట్టారు. అగ్నిమాపక దళం ఇప్పటికే మంటలను అర్పివేయడంలో నిమగ్నమై వుంది.

నగరంలో పెద్ద మార్కెట్‌వద్ద కొట్లాట ప్రారంభంకాగానే దుకాణ యజమానులు భయభ్రాంతులై తమ షాపులను మూసివేశారు. మొత్తం మార్కెట్ నిర్మానుష్యమైనది.

యు. ఎస్. ఐ. విలేకరి కల్లోలిత ప్రాంతానికి వెళ్ళిచూసినప్పుడు ఆకాశాన్ని పొగ మేఘాలు క్రమ్ముకొంటున్నట్టు కనుగొన్నాడు.

అన్ని విద్యా సంస్థలను, సినిమా హాళ్లను అనుకూడా వెంటనే మూసివేశారు.

అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. పి. సింగ్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 144 వ సెక్షన్ క్రింద నేడు మార్చి 20 వ తేదివరకు నిషేధాజ్ఞలను జారీచేశారు.

ఎన్నికల ప్రచారం ఉధృతపై కోపోద్రేకాలు పెచ్చుపెరిగినప్పట్నుంచి ఈ నిషేధపు ఉత్తరువును ప్రకటించారు.

జిల్లాలో కొన్నిచోట్ల శాంతికి భంగం కలిగించే సంఘటనలు జరిగినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఎన్నికల ఉద్రిక్త వాతావరణంలో సంఘ విద్రోహ శక్తులు తలమెత్తి హింసాకాండ సాగించగలవన్న భయాందోళనలతో నిషేధాజ్ఞలు ప్రవేశపెడుతున్నట్టు అధికార ప్రకటన వివరించింది.

జిల్లా అధికారులనుంచి ముందుగా అనుమతి పొందిన తర్వాత ఎన్నికల సభలను ఏర్పాటుచేసుకొనవచ్చునని ఈ ప్రకటన పేర్కొన్నది.

అయితే ఎన్నికల సభలలో కోపజనక ప్రసంగాలు చేయరాదని, హింసాత్మేషాలను ప్రోత్సహించే విషయాలను ప్రకటించరాదని కూడా అధికారులు ఉత్తరువు చేశారు.

బలోపేతమైన పోలీసుదళం ఒకటి కల్లోల ప్రాంతానికి హటాహటిగా వెళ్ళింది. పోలీసులు గాలిలోకి కాల్పులు జరపగా కోపోద్రిక్తమైన జనసమూహం చెదరిపోయింది.

పరిస్థితిని అదుపులోకి తీసికొని వచ్చినట్టు పోలీసు అధికారులు చెప్పారు.

నగర మధ్యప్రాంతంలోని అయిదు పోలీసు సర్కిల్స్‌లో కర్ఫ్యూను ప్రవేశపెట్టారు.

పోలీసు అధికారులపై చర్య గురించి బెదరింపు

శ్రీ జ్యోతిబసు వివరణ

కలకత్తా, ఫిబ్రవరి 21 — తాము అధికారానికి వస్తే సంఘ విద్రోహకశక్తులకు సహాయంచేస్తున్న కొందరు పోలీసు అధికారులపై దర్యాప్తు జరిపించగలమని కాబోయే యునైటెడ్ ఫ్రంట్ సభలో పేర్కొన్నట్టు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబసు నేడు వెల్లడించారు.

ఎన్నికల ప్రచారాధికారి శ్రీ జి.సి. రాయ్‌చవన్ లేఖకు శ్రీ జ్యోతిబసు జవాబియిస్తూ, తన ప్రసంగం గురించి పత్రికలలో వచ్చిన వార్తలు నిజంకావని అన్నారు.

ఆనాడు, తన పార్టీని ఎన్నికల సమయంలో అపకీర్తిపాలు చేయడానికి తనకు లేఖ వ్రాసినట్టు ఎన్నికల ప్రచారాధికారి చర్యను శ్రీ జ్యోతిబసు విమర్శించారు.

రాష్ట్రపతి పరిపాలన అమలుజరిపినప్పటి నుంచి 190 మంది మార్క్సిస్టుపార్టీ సభ్యులు సానుభూతిపరులు హత్యచేయబడ్డారని ఆయన అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు లోన్పాటులో పోలీసులు, సంఘ విద్రోహ శక్తులు, నక్సలైట్స్ ఈ దారుణ హత్యాకాండకు దిగినట్టు ఆయన ఆరోపించారు.

ఆత్మరక్షణ చేసుకొనవలసిందిగా తమ పార్టీయువకులను కోరామని, ఇది తమ ధర్మమని, హింసాయుత చర్యలకు దిగవద్దని దుష్పలితాలనుకూడా గుర్తించాలని అన్నారు.

ఎమ్.ఎల్.ఎ. రాజమణిదేవి ఇంట్లో దొంగతనం

హైదరాబాద్ ఫిబ్రవరి 22—హైదరాబాద్‌లో గల శాసనసభ్యురాలు శ్రీమతి రాజమణిదేవి ఇంటిలో కడచిన శుక్రవారంనాడు దొంగలు చొరబడి 2050 రూపాయలు విలువగల బంగారు గొలుసు, వంట సామగ్రి మున్నగు వాటిని దోచుకొనిపోయారు.

ఎస్. ఎస్. పి., జనసంఘాలపై ప్రధాని విసుర్లు

డీహార్‌షరీఫ్, ఫిబ్రవరి 22— పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితులు ఆందోళనకరంగా వున్నమాట నిజమేనని, శాంతియుత పద్ధతుల ద్వారా సమాజంలో మార్పులు రావని యువతరం భావిస్తున్నందుననే వారు బలప్రయోగ పద్ధతులకు దిగారని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీమతి గాంధి ఎస్.ఎస్.పి., జనసంఘాలను విమర్శించారు. ఈ పార్టీలు ఏర్పడిన నప్పటినుంచి దేశంలో రాజకీయ ప్రమాణాలు పడిపోయాయని అమె అన్నారు.

ఇంత బురద జల్లడం, రాళ్ళు వేయడం, అతిప్రసంగాలు చేయడం ఈ పార్టీలకొక లక్ష్యంగా మారిందని. ఇది అతిగా మారిందని అమె అన్నారు.

దేశంలో హత్యలు తేవడం తేలికైన విషయం కాదని, ద్వంద్వం జాతీయకరణ. ప్రీవిపర్సు రద్దులాంటి కొట్టిపాటి చర్యలు కూడా స్వార్థపరవర్గాల,పెట్టుబడిదారులదాకి గురిఅవుతున్నాయని శ్రీమతి గాంధి అన్నారు.

ఈ శక్తులు సరికొత్త అభ్యుదయకర చర్యలు అమలుపరచడానికి వ్యతిరేకంగా గుమిగూడుతున్నాయని అమె ఆరోపించారు.

నక్సలైట్లపై శ్రీమతి గాంధి విమర్శ

బీహార్‌షరీఫ్, ఫిబ్రవరి 22— నిన్న ఇక్కడ నక్సలైట్లను విమర్శిస్తూ, వారి చర్యలను ఖండించడానికి తనకు మాటలు చాలవని ప్రధాని ఇందిరా గాంధి అన్నారు.

దేశంలోని అభ్యుదయ శక్తులు, యువకులు తనతో చేతులు కలిపి, సంవిధానిక మైన, శక్తిమంతమైన ఉన్నత భారతాన్ని నిర్మాణానికి సోషలిజం ఏర్పాటులో కలసి రావలసిందిగా అమె విజ్ఞప్తి చేశారు.

"స్వంత ఆస్తులను తాకబోము"

వ్యక్తుల స్వంత ఆస్తులను స్వాధీనం చేసుకోవడంగాని, పారిశ్రామిక వేత్తల ఆస్తులను దుట్టుకోవడంగాని తమ పార్టీ ఉద్దేశం కాదని శ్రీమతి గాంధి అన్నారు.

శ్రీమతి గాంధి నిన్న అనేక సభలలో ఉపన్యసించారు.

తనపై కొన్ని ప్రతిపక్షాలు వ్యక్తిగతంగా దాడిచేస్తున్నవని, ఈ దాడులు "జాగృతమైన చేరు పురోగతి"ని అడ్డుకోజాలవని అమె అన్నారు.

ఎవరికి ఇష్టమున్నా లేకపోయినా మార్పు అనివార్యమని అమె అన్నారు.

నిరుద్యోగ సమస్య పెద్ద సమస్య అని, దానిని దశలవారిగా పరిష్కరించవలసి వున్నదని అమె అన్నారు.

శ్రీ గోరే సూచన

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెసు ఖండించి పార్టీల కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో దౌర్జన్య చర్యలకు, బెదరింపులకు, కవ్వింపులకు దిగరాదని ఒక సంయుక్త విజ్ఞప్తిని తయారు చేసేందుకు పశ్చిమ బెంగాల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీల అగ్రనాయకుల సమావేశం ఫిబ్రవరి 26న ఇక్కడ జరుగనున్నది.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ రాఘవన్ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు.

ఈ సమావేశానికి చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ హాజరు కావచ్చు.

పోతే వచ్చే ఎన్నికలలో అవసరమైనంత మంది పోలింగ్ ఆఫీసర్లు దొరకడంకష్టంగా వున్నదని, ఈ విషయంలో పరిస్థితి అసంతృప్తికరంగా వున్నదని. పట్టణ ప్రాంతాలలో ఈ సమస్య మరీ తీవ్రంగా వున్నదని శ్రీ రాఘవన్ చెప్పారు.

ఎన్నికలను వాయిదా వేయవద్దని అనేక రాజ రాజకీయ పార్టీలు తనకు లేఖలిచ్చాయని శ్రీ రాఘవన్ చెప్పారు.

డమ్ డమ్ ప్రాంతంలో ఇద్దరి హత్య

డమ్ డమ్ ప్రాంతంలో ఒక చోట ఇద్దరు వ్యక్తులను దుండగులు హత్యచేశారు.

మార్క్సిస్టు పార్టీ అనుయాయులు ఈ వ్యక్తులను వెంటబడి తరుమగా, ఈ యిద్దరు దగ్గరలో వున్న ఒక యింట్లో తలదాచుకున్నారని, కాని వారిని మార్క్సిస్టులు బయటకు లాగి పొడిచి, చంపారని వార్తలు.

మార్క్సిస్టు పార్టీ ఆఫీసుపై దాడి

కూచ్‌బిహార్ జిల్లాలో దినాతా అనే ప్రాంతంలో మార్క్సిస్టు పార్టీ కార్యాలయంపై ఫార్వర్డ్‌బ్లాక్ పార్టీ అనుచరులు దాడి చేశారు. వారక్కడి పార్టీ జెండాను దించివేసి, సైన్ బోర్డును నాశనంచేశారు. కొందరు పార్టీ కార్యకర్తలను కొట్టారు.

శ్రీ బద్రీవిశాల్‌పిట్టి గొలిగుడా చమన్ ప్రజాసమితి మద్దతు

హైదరాబాదు, ఫిబ్రవరి 22— గొలిగుడా చమన్ ప్రజాసమితి కార్యకర్తలు సంయుక్త సోషలిస్టుపార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రత్యేక వాది శ్రీ బద్రీ విశాల్ పిట్టిని సమర్థించేందుకు నిశ్చయించారు.

ఆ ప్రాంతం కార్యకర్తలు డాక్టర్ జగన్నాథం అధ్యక్షతన సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలి పరిణామాల వల్ల ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి శ్రీమతి ఇందిరాగాంధికి ఏజెంటుగా మారిపోయారని అర్థమవుతున్నదని సమావేశం అభిప్రాయపడ్డది.

తెలంగాణా విద్యార్థుల కార్యాచరణ సమితి సభ్యుడు గొలిగుడా చమన్‌కాలనీ సమావేశకర్త శ్రీ ఎ. సత్యనారాయణ నేడొక ప్రకటనలో శ్రీ బద్రీవిశాల్‌పిట్టిని బలపర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కొంతమంది ప్రత్యేక తెలంగాణా వాదులు నిర్లక్ష్యం దాధ్యతారహిత ధోరణులవల్ల ప్రత్యేక తెలంగాణా 1977 లోనే అస్తమించిందని, ఇది చాల ప్రమాదకరమైనదని ఈ క్షణంలోనే ప్రత్యేక తెలంగాణా ఏర్పాటుకు కృషిచేసేందుకు శ్రీ బద్రీ విశాల్‌పిట్టిని బలపర్చాలని ఆయన కోరారు.

జంటనగరాలలోని 18 కార్మిక సంఘాల నాయకులు ఎస్. ఎస్. పి. అభ్యర్థి శ్రీ బద్రీ విశాల్ పిట్టిని సమర్థిస్తూ నేడొక ప్రకటన చేశారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్మికుల సంఘం, రోడ్డు రవాణా సంస్థ కార్మిక సంఘం, ప్రాగాటూల్స్, విద్యుచ్ఛక్తిరోడ్డు, తదితర సంస్థలు శ్రీ బద్రి విశాల్‌పిట్టిని బలపరుస్తున్నట్టు ప్రకటించారు.

అధికార కాంగ్రెసువారు కిరాయి గూండాలతో చిలకలగుడాలోని ఎస్. ఎస్. పి. ఎన్నికల కార్యాలయంపై దాడి చేయించి తమ కార్యకర్తలపై దౌర్జన్యం జరుపుతున్నారని ఎస్. ఎస్. పి. కేంద్ర కార్యాలయం నేడొక ప్రకటనలో ఆరోపించింది.

ఈ గూండాలు తమ పతాకాన్ని చించివేశారని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భవిష్యత్తులో జరిగే పరిణామాలకు అధికార కాంగ్రెసు బాధ్యత వహించవలసి వుంటుందని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

జంటనగరాల ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థి నాయకులు హైదరాబాద్ విద్యార్థి ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ జలీల్‌పాషా అధ్యక్షతన ఇటీవల సమావేశమై, నికిందరాబాద్ నియోజకవర్గం నుంచి ప్రజాసమితి అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ ఎం. ఎం. హసీమ్‌ను బలపరచాలని తీర్మానించారు.

ఎస్.ఎస్. పి. అభ్యర్థి శ్రీ బద్రి విశాల్ పిట్టిని బలపరుస్తూ విద్యార్థి కార్యాచరణ సమితి తీసుకొన్న నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శించారు.

గుర్రం ఎన్నికల చిహ్నంగల అభ్యర్థి బండిపై ప్రచారం

హైదరాబాద్, ఫిబ్రవరి 22— హైదరాబాద్ నగర నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న ఒక అభ్యర్థికి ఎడ్లబండి శకం ఇంకా పోలేదు.

ఆ అభ్యర్థి ఎన్నికల చిహ్నం గుర్రం. అయితే తన నియోజకవర్గంలో ఎడ్లబండిపైనే ఆయన ఎన్నికలప్రచారం చేస్తున్నాడు.

బండిపై పర్చుకేజుల్, గుర్రం బొమ్మతో వస్తుతిస్తున్నారు. కొంతమంది ఒకవేళ గుమిగూడకం కనిపిస్తే చాలు ఆయన ప్రసంగిస్తారు.

ఆయనపేరు శ్రీ రాయనం వెంకటరావు.

ఆయనకు ఉద్దేశించి ప్రసంగించడానికి కొంత ఉత్సాహం చూపులారో, అంతమంది ఉద్దేశించి ప్రసంగించడానికిఅయినా అంతే.

ఆయనకు ఏడుగురు ప్రత్యర్థులున్నారు. వారిలో ముఖ్యులు రద్దు అయిన లోకసభ సభ్యులు డాక్టర్ మెల్కోటే, అధికార కాంగ్రెసు పక్షపుగల డాక్టర్ బద్రుద్దీన్ ఖాజీ కూడా వున్నారు.

వ్యాపార బ్యాంకులకు రిజర్వు బ్యాంకి బుజబొలు

వడ్డీరేటుకు గరిష్ట పరిమితి

బొంబాయి, ఫిబ్రవరి 22— రిజర్వు బ్యాంకు నుంచి పరిమితికిమించి అప్పులు తీసుకొనే వ్యాపార బ్యాంకులపై 15 శాతం వడ్డీ గరిష్ట పరిమితిని రిజర్వుబ్యాంకు నిర్ణయించింది.

ప్రస్తుతం వున్న నిబంధనల ప్రకారం జరిమానా వడ్డీ 15 శాతానికి మించి వ్యాపార బ్యాంకు చెల్లించవచ్చు అయితే ఈ గరిష్ట పరిమితి వడ్డీ అ బ్యాంకి అవసరాలకు అనుగుణంగా వుంటుంది.

జంటనగరాలలో కాలేజీలు, హైస్కూల్స్ మూసివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 22— ఎన్నికలు ముగిసేవరకు తరగతులను హాజరుకావలసిన విద్యార్థి ఫ్రంట్ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోవడంతో జంటనగరాలలో నేడు పెద్ద కాలేజీలు, హైస్కూల్స్ మూసివేశారు.

"ఫ్రంట్ గెలువకపోతే ఇవే చివరి ఎన్నికలు"

ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ హెచ్చరిక

గుల్బర్గా, ఫిబ్రవరి 22—

ప్రజాస్వామిక పక్షాల ఫ్రంట్‌ను ప్రజలు ఎన్నుకొనకపోతే "ఈ ఎన్నికల తరువాత ఇక ఎన్నికలు దేశంలో వుండకపోవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ గుల్బర్గా జిల్లాలో ఎన్నికల సభలలో ఉపన్యసిస్తూ హెచ్చరించారు.

ప్రజలు, కమ్యూనిస్టు, దేశాలలో హిటిరి కమ్యూన్ల వ్యవస్థకు యిష్టపడతారో లేక ప్రజాస్వామిక జీవన విధానమే కొనసాగాలని కోరుకుంటారో అని పాటిల్ ప్రశ్నించారు.

కేంద్ర పాలిత రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్‌లో అరాచక పరిస్థితిని గురించి ప్రస్తావిస్తూ ఆయన, ఇంత భద్రతా రాహిత్య పరిస్థితులు వున్న ప్రజలు తిరిగి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధినే అధికారానికి తెస్తే అప్పుడది ప్రజాస్వామ్యానికి,బహుశా ఎన్నికలకు భరతవాక్యం చెప్పినట్టే అగలదని అన్నారు.

మంచిర్యాలలో కొత్త కాంగ్రెసు కార్యకర్తల దౌర్జన్యం

ప్రజాసమితి నాయకుని ఆరోపణ

మంచిర్యాల, ఫిబ్రవరి 22—తాను ఇంట్లో లేని సమయంలో అధికార కాంగ్రెసు కార్యకర్తలు తన ఇంటిపై దాడిచేసి, దుర్భాషలాడారని ఆరోపిస్తూ మంచిర్యాల ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రమురాములు నేడొక ప్రకటన చేశారు.

ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు దాస్ బంగళాలో కాంగ్రెసు కార్యకర్తలను కలుసుకొన్న తరువాత తన ఇంటిపై దాడి జరిగిందని ఆయన ఆరోపించారు.

సమితి అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే పరిణామాలు తీవ్రంగా వుండగలవని ఇంటిలో వారిని హెచ్చరించారని కూడా ఆయన ఆరోపించారు.

మందమర్రి, రామకృష్ణపురం గని కార్మికులు ప్రజాసమితి అభ్యర్థి శ్రీ కృష్ణారావును బలపరుస్తూ నేడు ఉరేగింపు జరిపారు.

మంచిర్యాల మున్సిపల్ ఉద్యోగుల సంఘం, హమాలీల సంఘం, విద్యుత్ బోర్డు సంఘం, ఎ. సి. సి. సిమెంటు కార్మికుల సంఘం ప్రజాసమితి అభ్యర్థిని బలపరుస్తూ తీర్మానించారు.

ఆదిలాబాద్ జిల్లాలోని కళాశాల, ఉన్నత పాఠశాలలు తదితర పాఠశాలల విద్యార్థులు ఎన్నికల ప్రచారం చేయడానికి నేడుమంచి తరగతులను బహిష్కరించారు.

నేడు జరిగిన బహిరంగసభలో జిల్లా ప్రజాసమితి నాయకుడు శ్రీ రమురాములు, శ్రీ ప్రకాశ్, శ్రీ పీరగౌడ్ ప్రభృతులు ప్రసంగించారు.

కావేరి నదీ జలాల పంపకం సమస్య

పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ వివరణ

తంజావూరు, ఫిబ్రవరి 22—కావేరీ నదీ జలాల పంపకం విషయంలో తమిళనాడుకు, పొరుగు రాష్ట్రాలకు మధ్యవున్న వివాదాన్ని తేలికగా పరిష్కరించవచ్చునని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ గత రాత్రి ఇక్కడ చెప్పారు.

అరన్‌దంగి వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ అయన ఈ విషయం చ

తూర్పు పాకిస్తాన్‌లో మృతవీరుల స్మారక దినం

స్వార్థపరవర్గాల ఆర్థిక పెత్తనాన్ని సహించబోమని రెహమాన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

బెంగాలీ భాషా ఉద్యమం సందర్భంలో 1952 లో మరణించినవారికి శ్రద్ధాంజలి ఘటించేందుకు నేడు తూర్పు పాకిస్తాన్‌లో "షహీద్ దినం" జరుపుతున్నట్టు పాకిస్తాన్ రేడియో తెలిపింది.

ఢాకాలో కాగడాల ఊరేగింపు జరిగింది. ఊరేగింపు తరువాత జరిగిన సభలో అవామీ లీగ్ అధిపతి షేక్ ముజీబుర్‌రెహమాన్ మాట్లాడుతూ, ప్రజల తీర్పును స్వార్థపర వర్గాలు అంగీకరించడం లేదని, వచ్చే కొద్ది రోజులలో ప్రజలు మరింతగా త్యాగాలు చేయవలసివస్తుందని అయన హెచ్చరించారు.

తూర్పు పాకిస్తాన్‌పై ఆర్థిక పెత్తనాన్ని వుంచుకొనాలని స్వార్థపర వర్గాలు యోచిస్తున్నాయని అయన అన్నాడు. అయితే, దీనిని ప్రజలు సహించరని అయన అన్నారు.

ఇండోర్‌లో ఏడుగురి పోటీ

ఇండోర్, ఫిబ్రవరి 21— ఇండోర్ లోకసభ సీటుకు ఏడుగురు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అలా ఎందుకుపోటీ చేయవలసి వస్తున్నదో వారు ఇండోర్ ప్రెస్ క్లబ్, అనియర్ ఛాంబర్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన "ముఖాముఖి" కార్యక్రమంలో చెప్పారు.

నోటిమాట లేకుండా ఒంటరిగా ప్రచారం

జైపూర్, ఫిబ్రవరి 21— ప్రతిపక్ష కాంగ్రెసు నాయకత్వం వహించిన జాతీయ ఫ్రంట్ తరపున రాజస్థాన్‌లోఒంటరిగా ప్రచారంసాగిస్తున్న ఏకైక వ్యక్తి కోట మహారాజా మాత్రమే.

బహిరంగ సభలలో అయన పలికే మాటకూడా మాట్లాడరు.

ఎన్నికల సభలో అయన కనిపించేసేపాలు అయన ఎవరిని సమర్థిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకొనగలరని మహారాజా ప్రతినిధి ఒకరు చెప్పారు.

రూలావార్ నియోజకవర్గంనుంచి లోకసభకు తిరిగి పోటీచేస్తున్న శ్రీ బ్రిజ్‌రాజ్‌సింగ్‌కు,అప్రాంతంలో పోటీ చేస్తున్న ఫ్రంట్ అభ్యర్థులకు మహారాణీ, మహారాజా ప్రచారం చేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో జీపు ప్రమాదం: ఇరువురి మృతి

గ్వాలియర్, ఫిబ్రవరి 21— మధ్యప్రదేశ్‌లోని గునాజిల్లా గర్తా స్టేషన్ సమీపంలో కడచిన రాత్రి గూడ్సుకు జీపు ఢీకొనడంతో ఇద్దరు జనసంఘం కార్యకర్తలు మరణించారు.

ఎగుమతుల పరపతిపై అదనపు ఋణసౌకర్యాలు

ఫిబ్రవరి 26 నుంచి కొన్ని మార్పులు అమలు

బొంబాయి, ఫిబ్రవరి 21—

ఎగుమతులపరపతిపై మంజూరు చేసే రీఫైనాన్స్ సౌకర్యాల ప్రాతిపదికలో కొన్ని మార్పులను నేడు రిజర్వు బ్యాంకు ప్రకటించింది. ఈ కొత్త విధానం ఫిబ్రవరి 26 వ తేదీ నుంచి అమలులో వుంటుంది.

1970 వ సంవత్సరంలో నగటు ఎగుమతి ఋణాలలో పదిశాతంతో సమానంగా నికరపు సాంద్ర నిష్పత్తితో నిమిత్తంలేకుండా 4.5శాతంమీద అదనపుపరపతి సౌకర్యాలను కల్పించడం ఈ కొత్త మార్పులలో ఒకటి.

నగటు ఎగుమతుల పరపతిలో పదిశాతం పరపతి బ్యాంకు రేటుమీద అదనపు మొత్తాలను మంజూరు చేయడం రెండవది.

ఏ బ్యాంకు వివరపు సాంద్ర నిష్పత్తిని అంచనా వేయడంలో అదనంగా ఇచ్చే ఋణాల మొత్తాలను లెక్కలోకి తీసుకొనలేదని రిజర్వుబ్యాంకు ప్రకటన తెల్పుతున్నది

ఈ చర్య ఫలితంగా 1971 డిసెంబర్ 31 వ తేదీవరకు బ్యాంకులు నికరపు స్థితిపరుల విషయంలో ఎట్టి నిర్బంధాలు అమలులోకి రాబోవు. ఎగుమతుల ఋణాలపై గరిష్టపు వడ్డీరేటు అరుశాతంగా వుంటుంది. ఈ విషయంలో మార్పువుండదు.

నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఎగుమతి ఋణాలను పూర్తిగా వినియోగించేటట్లు చూడడానికి బ్యాంకులు తగువర్యలు తీసికొనాలని రిజర్వు బ్యాంకు పునరుద్ఘాటించింది. ఎగుమతుల అవసరాలకు నిర్ణయించిన కాలపరిమితిని, మొత్తాలను ఎట్టి పరిస్థితులలోను మించకుండా చూడాలని కూడా బ్యాంకు సూచించింది.

రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎస్. జగన్నాథన్ ఇటీవల కలకత్తాలో చేంబర్‌ఆఫ్ కామర్స్ ప్రచార నిర్వాహకులతో చర్చలు జరిపిన తర్వాత ఇట్టి నిర్ణయం తీసుకున్నారు.

ప్రస్తుతం అమలులో వున్న విధానాన్ని అనుసరించిన పక్షంలో 1971వ సంవత్సరంలో 4.5 శాతం మీద ప్రత్యేక సదుపాయాన్ని వినియోగించుకొని, ఎగుమతుల ఋణాలపై అదనపు నిధులను పొందడం లాభదాయకంగా వుండబోదన్న అభిప్రాయం ఈ చర్యలలో వ్యక్తమైంది.

శ్రీ ఎ. కె. గోపాలన్ ఓటమికి కొత్త కాంగ్రెసు పట్టుదల

పాల్‌ఘాట్, ఫిబ్రవరి 21—పాల్‌ఘాట్ జిల్లాలో ప్రజలకు ప్రశాంతమైన జీవితం కావాలంటే లోకసభకు పోటీ చేస్తున్న శ్రీ ఎ. కె. గోపాలన్ ఓటమి అవసరమని కేరళ కొత్త కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కె. విశ్వనాథన్ మొన్న ఉద్ఘాటించారు.

పాత కాంగ్రెసుకు నారికేళ విందు

బరోడా, ఫిబ్రవరి 21—ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థిగా బరోడా పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న మహారాజా ఫతేసింగ్‌రావు గైక్వాడ్ వలంటీర్లకు ప్రతిరోజు కొబ్బరి బొండాల విందు లభిస్తున్నది.

పోలింగ్‌కు ముందు జరుగుతున్న ఈ విందు విజయాన్ని కాంక్షిస్తూ కాదు, అవసరం కొలది జరుగుతున్నది.

ఎన్నికల ప్రచారంలో మహారాజా వెళ్ళిన చోటల్లా గ్రామాలలో సంప్రదాయ భావాలుగల స్త్రీలు తమ మాజీ పరిపాలకునికి కుంకుమ దిద్ది, పూలదండలు వేసి కొబ్బరికాయలతో స్వాగతం చెబుతున్నారు.

ప్రతి రోజు వందలకొలది కొబ్బరికాయలు లభిస్తున్నాయి.

నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలోగల పాత కాంగ్రెసు ఎన్నికల కార్యాలయాలకు ఆ కొబ్బరికాయాలను పంపించడం మంచి పద్ధతిగా మహారాజా ఎన్నికల ప్రచార నిర్వాహకులు నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచం బ్యాంకి ఋణ సహాయం

30 కోట్లు లభించగలదని ఆర్థిక మంత్రి ప్రకటన

కర్నూలు, ఫిబ్రవరి 21— ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ దారులను లాభదాయకమైన పశుకాలను చేపట్టడానికి ప్రపంచం బ్యాంకి 30 కోట్లమేరకు ఋణ సహాయం చేయనున్నట్టు రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయ భాస్కర రెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఈ పశుకాలలో ట్రాక్టర్ల కొనుగోలు కూడా వుంటుంది.

అయన ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు మరి 40 కోట్లు ఖర్చు చేయగలమని అన్నారు.

జనసంఘం అభ్యర్థులలో 111మందిపట్టభద్రులు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21—లోకసభకు పోటీ చేస్తున్న 155 మంది జనసంఘ అభ్యర్థులలో 111 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు, గ్రాడ్యుయేట్లు వున్నారు.

జనసంఘం అభ్యర్థుల సగటు వయస్సు 41 సంవత్సరాలు. ఇద్దరు అభ్యర్థులు శ్రీ గజేంద్రసింగ్ (భిల్వారి), శ్రీ పాణ్డియన్ (కేరళ) వయస్సు 25 సంవత్సరాలు మాత్రమే. జనసంఘం అభ్యర్థులలో ఎక్కువ వయస్సుగల అభ్యర్థిని శ్రీమతి గాయత్రిదేవి. ఆమె వయస్సు 70 సంవత్సరాలు.

జనసంఘ అభ్యర్థులలో 39 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు, 72మంది గ్రాడ్యుయేట్లు, 110 మంది ఇంటర్ వరకు చదివినవారు, 25 మంది మెట్రిక్యులేట్స్.

వీరిలో 39 మంది వ్యవసాయదారులు, 34 మంది న్యాయవాదులు, 20 మంది సంఘ సేవకులు,17 మందికాలేజిఅధ్యాపకులు,ఇద్దరు హైస్కూల్ టీచర్లు, అరుగురు వైద్య వృత్తిలోవున్నవారు. 18 మంది వ్యాపారులు, ఇద్దరు పారిశ్రామికవేత్తలు, ముగ్గురు జర్నలిస్టులు, ముగ్గురు హాజీ సంస్థనాయకులు, ముగ్గురు మహిళలు, ఒక ఇంజనీర్, ఒక ఉద్యోగి, అయిదుగురు ప్రయివేటు సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు.

జనసంఘ అభ్యర్థులలో 24 మంది రద్దు అయిన లోకసభ సభ్యులు.

వయస్సు చూస్తే పది మంది అభ్యర్థులు 30 సంవత్సరాల లోపువారు. అరుగురు 50 సంవత్సరాల పైబడినవారు.

జనసంఘం పోటీ చేస్తున్న 155 నియోజకవర్గాలలో 25 రిజర్వుడు స్థానాలు.

స్వర్గీయ బాలగంగాధర తిలక్ కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21— ఇక్కడ సాహిత్య అకాడమీ ఆవరణలో నేడు జరిగిన ఒక ఉత్సవంలో వివిధ భారతీయ భాషలలో ప్రఖ్యాత రచయితలు 16 మందికి బహుమతి ప్రదానం జరిగింది.

తెలుగులో 'అమృతం కురిసిన రాత్రి' వ్రాసిన స్వర్గీయ బాలగంగాధరతిలక్‌కు బహుమతి లభించింది.

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాయిదా సమస్య

న్యాయశాస్త్ర రీత్యా చిక్కులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

లోకవ్యాప్తంగా జనరల్ ఎన్నికలు జరుగుతుండగా రాష్ట్రపతి ప్రకటన ద్వారా పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు వాయిదా వేయవచ్చునా?

ఈ విషయమై యు. ఎస్. బి. వార్తా సంస్థ జరిపిన సర్వేలో న్యాయశాస్త్ర రీత్యా కొన్ని అడ్డంకులు కలవని వెల్లడైనది.

లక్ష్యపుర పరిస్థితులలో కొన్ని నియోజకవర్గాలలో పోలింగ్ వాయిదా వేయడానికి, ఎన్నిక పూర్తిలేనే గడువును పొడిగించడానికి ఎలెక్షన్ కమిషన్‌కు అధికారం వున్నప్పటికీ, తిరిగి ఎన్నికలు లేవే లేవేలను నిర్ణయించుకుంటూ మొత్తం రాష్ట్రంలో ఎన్నికలను ఎలెక్షన్ కమిషన్ వాయిదా వేయగలదా అన్నది అనుమానస్పదం.

హరిజనవాడలలో పోలింగ్ కేంద్రాలు

శ్రీ సేన్‌వర్మ వివరణ

పూరీ, ఫిబ్రవరి 21— హరిజనులు అధికంగావున్న ప్రాంతాలలో అదనపు పోలింగ్ కేంద్రాలను నెలకొల్పాలన్న ఆలోచన కొత్తది ఏమీకాదని, ఈ నిర్ణయం రెండు సంవత్సరాల క్రితమే గైకొనబడ్డదని ఎన్నికల చీఫ్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మ ప్రకటించారు.

లోకసభకు కాదు పోటీచేస్తున్న పాణిపూర్ నియోజకవర్గంలోని హరిజన ప్రాంతాలలో పోలింగ్‌కేంద్రాల సంఖ్యను పెంచే ప్రతిపాదనను ధారాలను ప్రాంతపోలీ చైర్మన్ ఇటీవల అభ్యంతరం చెప్పారు.

విద్యుత్ ఉద్యోగుల సమ్మె ప్రతిపాదన విరమణ

విజయవాడ, ఫిబ్రవరి 21— విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) మధ్యమంత్రి మధ్య ఒప్పందం కుదిరిన దృష్ట్యా రేపు ఉదయం నుంచి విజయవాడలో విద్యుత్‌శాఖ పనివారి సమ్మె ప్రతిపాదనను విరమించుకొనుటకు ఉద్యోగుల సంఘం ప్రాంతీయ శాఖ కార్యదర్శి శ్రీ డి. ఉమామహేశ్వరరావు ప్రకటించారు.

ఫ్రంట్ పార్టీల అభ్యర్థుల విజయానికి గట్టి కృషి

పార్టీ అధ్యక్ష, కార్యదర్శులకు పాతకాంగ్రెసు ఎ.ఐ.సి.సి.కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ సర్క్యులర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21—

ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్‌లోని పార్టీ అభ్యర్థి పోటీచేసే నియోజకవర్గాలలో ఆ అభ్యర్థిని ఫ్రంట్‌లోని అన్ని పార్టీల కార్యకర్తలు బలపరచవలసిన ఆవశ్యకత కలదని పాత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల అధ్యక్ష, కార్యదర్శులకు పంపిన సర్క్యులర్‌లో ఒక ఉమ్మడి అభ్యర్థి విజయానికి అన్ని పార్టీల కార్యకర్తలు కలసిపని చేయడం సులభ సాధ్యమని స్పష్టం చేశారు.

ఆ సర్క్యులర్‌లో అయన ఇంకా ఇలా పేర్కొన్నారు:

"ఒకరికంటె ఎక్కువ ఫ్రంట్ పార్టీలు పోటీచేస్తున్న కొన్ని నియోజకవర్గాలలో మాత్రమే కలసి పనిచేయడం కష్టం. తమ అభ్యర్థులు వున్న నియోజక వర్గాలలో ఆయా పార్టీలు తమ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయడం సహజం.

"ఆ నియోజకవర్గాలలో కూడా మన ప్రచార ప్రత్యర్థి అధికారపక్షం లేదా వారితో ఎన్నికల ఒప్పందం చేసుకొన్న పార్టీల అభ్యర్థి.

"దేశంలో కొన్ని ప్రాంతాలలో ఫ్రంట్ ఉమ్మడి అభ్యర్థి వున్న నియోజకవర్గాలలోని విజయం కోసం ఫ్రంట్‌లోని పార్టీల కార్యకర్తలు అందరు కలసి కృషి చేయడం మనకు విదితమే.

"అన్ని నియోజకవర్గాలలోను అలాగే జరగాలి. ఫ్రంట్ ఉమ్మడి అభ్యర్థికి ప్రతి ఒక్కరికీ మన కార్యకర్తలందరూ గట్టిగా కృషిచేయాలి. ఇందుకు మన కార్యకర్తలను సమీకరించాలి."

జునాఘడ్‌లో శ్రీ కె. కె. షా సభలో రాళ్ళు, చెప్పుల వర్షం

జునాఘడ్, ఫిబ్రవరి 21— కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. కె. షా నిన్న రాత్రి ఇక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తున్న సందర్భంలో అయనపై రాళ్ళు, పాదరక్షలు పడినట్టు నే డిక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

సర్దార్ పటేల్‌గురించి ఇటీవల చేసినట్టు చెప్పబడుతున్న వాఖ్యలపై శ్రీ షా చెప్పిన సమాధానంపై తృప్తిపడనిప్రజలు అయనపై రాళ్లు, చెప్పులు విసరడం ప్రారంభించారు.

శ్రీ షా ప్రసంగాన్ని గాని, అధికార కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నవాబీఖాన్ వికారియా ప్రసంగాన్ని గాని సాగనీయలేదు.

వారిదుపురు పోలీసుల రక్షణతో వేదిక దిగి వెళ్ళిపోయారు.

సిలిగురి జైలునుంచి 23మంది ఖైదీల పరారీ

సిలిగురి, ఫిబ్రవరి 21— సిలిగురి స్పెషల్ జైలునుంచి నేడు 23 మంది ఖైదీలు తప్పించుకొనిపోయినట్టు పోలీసులు చెప్పారు. వీరిలో నక్సలైట్స్‌కూడా కలరట.

వార్డర్ జైలు ప్రధాన ముఖద్వారం తెరుస్తుండగా ఈ ఖైదీలు తప్పించుకొని పోయారు.

వారిలో నల్గురిని స్థానిక ప్రజల సహాయంతో ఆ పట్టణం చుట్టుప్రక్కల ప్రాంతాలలో అరెస్టు చేశారు.

మిగతావారి కోసం గాలింపు కొనసాగుతున్నది.

గౌహతి, ఫిబ్రవరి 21—పాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప అస్సాంలో ఫిబ్రవరి 27 నుంచి రెండు రోజులపాటు ఎన్నికల పర్యటన జరుపుతారు.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

శ్రీ ముళ్ళపూడి వెంకటరావు మెమోరియల్ పబ్లిక్లిక్, తణుకు (పశ్చిమ గోదావరి జిల్లా)-సెమ్యులర్ క్లాసులు 26-2-1971 నుంచి ప్రారంభమగును.

ప్రిన్సిపాల్ I. C.

NOTICE

Motor/Fire Cover Note leaves bearing Nos. 418935 to 418940 and 410445 to 410460 have been lost and are treated as cancelled. Insuring public are warned that any cover Note bearing the aforesaid numbers are not valid and no liability devolved on the Oriental Fire & General Insurance Company Ltd., under any such Cover Notes wrongfully issued.

The Oriental Fire & General Insurance Co., Ltd

పార్వతీపురం మునిసిపాలిటీ

వేలం ప్రకటన

1971–72 సంవత్సరపు రోజువారి పరియు వారపు సంతలు, పశువుల సంత, కుమేళాలు, వగైరాలలో రుసుములు వసూలు చేసుకొనుటకున్నూ, మునిసిపాలిటీచెందిన ఖాళీగా యున్న గోడౌనులను ది 1–4–71 నుండి 31–3–72 తేదీవరకు అద్దెకిచ్చుకొనుటకున్నూ 1971 మార్చి 15 వ తేదీ సోమవారం, మధ్యాహ్నం 3–00 గంటలకు మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ కార్యదర్శి వారిచేగాని వారి అనుమతిపొందిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. వేలంలో పాడదలచినవారు నోటిఫికేషనులో తెలిపిన ప్రకారం సాల్వెన్సీ సర్టిఫికెట్లు దాఖలు చేయుచూ అవసరమైన ధరావత్తులు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పని చేయుకాలములో అడిగి తెలుసుకొనవచ్చును.

(సం) పి. సుబ్రమణ్యం,
కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, అటవీ శాఖ
సామిల్లు డివిజను, రాజమండ్రి

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ సంతకము చేసిన ఆఫీసరు వారిచే ది. 4–3–71 మధ్యాహ్నం 1–00 గంటకు చేరునట్లుగా దిగువ తెలిపిన పనులుచేయుటకు సీలువేసినటెండర్లు కోరబడుచున్నవి. ఈ పనులుచేయుటకు టెండర్లు దాఖలపరచుకొన్నవారు ది. 4–3–71 మధ్యాహ్నం 1–15 గంటకు టెండర్లు విప్పు సమయమున జిల్లా అటవీ శాఖాధికారి, సామిల్లు డివిజను ఆఫీసు నందు హాజరుకావచ్చును. టెండర్లు జిల్లా అటవీ శాఖాధికారిచేగాని వారి అధీనములోనుండిన మరియొకరిచేగాని విప్పబడును.

షెడ్యూలు

క్రమ సంఖ్య	పనిపేరు	పనిపరిమాణము	పని పూర్తి చేయవలసిన కాలపరిమితి	ధరావతు కట్టవలసిన సొమ్ము
1.	1.524 మీ × 0.6096 మీ (5' × 2') క్రేటు 63.5 మి. మీ. × 50.8 మి.మీ 2½" × 2" సెక్షను కలిగిన కర్ర నైజులలో పైన నాలుగు, క్రింద నాలుగు నైజులు పెట్టి వలయునటువంటి 152.4 మి. మీ × 6 గేజు (6" × 6 Gauge) మేకులు కొట్టి తయారుచేయుటకు	12,831 Nos	ది. 30–4–71 తేదీ వరకు గాని లేక అంతకు ముందుగాదే	రూ. 300–00

నిబంధనలు

1. సీలువేసిన టెండర్లు, క్రేట్లు తయారుచేయుటకు (పనిదురు) మాత్రమే.
2. పైన చెప్పిన పని చేయుటకు వలయునటువంటి కర్ర నైజులు, మేకులు, యంత్ర సామగ్రి మొదలగునవి ఈ డివిజను వర్క్‌షాపులో ఇవ్వబడును. పై పనులు వర్క్‌షాపు స్థలములో మాత్రమే తయారు చేయవలయును.
3. ప్రతి ఒక క్రేటు తయారుచేయుటకు ధర టెండరులో వేయవలయును.
4. సీల్డు టెండరుతోపాటు స్టేట్‌బ్యాంకులో గాని, ట్రెజరీలోగాని షెడ్యూలులో తెలియపరచిన ధరావతుసొమ్ము "రెవిన్యూ డిపాజిట్– సామిల్లు డివిజను–రాజమండ్రి" ఖాతాకు జమకట్టినటువంటి ధరావతు చెలాను పంపవలెను.
5. టెండరు పరచుట మరియు టెండరు ఫారములు రు. 2–07 పై (స్టేట్సు టాక్సులో సహా) చెల్లించి జిల్లా అటవీశాఖాధికారి, రాజమండ్రి ఆఫీసునుండి పొందవచ్చును. టెండర్లు నిర్ణీత ఫారములో మాత్రమే పంపింపవలెను.

సం॥/–
జిల్లా అటవీ శాఖాధికారి,
సామిల్లు డివిజను, రాజమండ్రి.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు : మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్,
'హరి నివాస్', 36, కన్నింగ్‌హాం రోడ్, బెంగుళూరు-1B ఫోన్ : 28175, 28176
బ్రాంచీలు : అరుణ్ చాంబర్స్, టార్డియో మెయిన్ రోడ్, బొంబాయి-34. ఫోన్ : 374170
10-ఎ. గోవింద్ మాన్షన్, హెచ్-బ్లాకు, కన్నాట్‌సర్కస్, న్యూఢిల్లీ-1. ఫోన్ : 564345
35-37. తంబుచెట్టి వీధి, మద్రాసు-1. టెలిఫోన్ : 23692

ఆంధ్రప్రదేశ్‌కు డీలర్లు :

ఆర్మూరు – మోడరన్ రేడియో హౌస్, గాంధీ రోడ్. * భీమవరం – భర్గవీ ఎలక్ట్రికల్స్. * చిత్తూరు – ఆంధ్ర రేడియో అండ్ ఎలక్ట్రికల్స్. కడప–బీ కె ఎలక్ట్రికల్స్. * ధర్మవరం–ఏషియానాఎలక్ట్రికల్స్,పోస్టురోడ్. * ఏలూరు – నేళ్ళ రాజా. * గుడివాడ – వెంకటేశ్వర రేడియో హౌస్ గుంటూరు – అమరా సుబ్బారావు, రేపల్లె; మోహన్ రేడియో సెంటర్, పట్నం బజారు; అమీన్ ట్రేడర్స్ – చీరాల * తెనాలి – మెస్సర్సు అప్పర్ ఏజెన్సీస్, బోస్ రోడ్. * హైద్రాబాద్ – కృష్ణా ఎంటర్ ప్రైజెస్, ప్యాలెస్ హోటల్ బిల్డింగు, నాంపల్లి రోడ్. * కాకినాడ – వెంకటేశ్వర రేడియో అండ్ ఎలక్ట్రికల్స్, స్టేషన్ రోడ్ * కాచూరెడ్డి – మదన్‌లాల్ అండ్ సన్స్. * కనిగిరి – మురళి ఏజెన్సీస్. కరీంనగర్ – కొండయ్య అండ్ కం., టవర్ రోడ్ * కర్నూలు – బాలాజీ ఏజెన్సీస్ 13, శ్రీ వెంకటాచలపతి మరీన్ బజారు. * మచిలీపట్నం – రత్నం ఎలక్ట్రికల్ అండ్ జనరల్ స్టోర్సు. * మదనపల్లి – వీణా రేడియో హౌస్, అవెన్యూ రోడ్. * మహబూబ్‌నగర్ – సుజాతా ఏజెన్సీస్, స్టేషన్ రోడ్. * మాదన్నపేట – సూర్యా ఎలక్ట్రికల్స్. * మెదక్ – మహేష్ రేడియో హౌస్. * సంద్యాల – శ్రీనివాస రేడియో సేల్స్ అండ్ సర్వీసు. * నెల్లూరు – రేడియో కార్నర్. * రాజమండ్రి – రామకృష్ణ రేడియో అండ్ టెలివిజన్ కార్పొరేషన్ పోస్టుగేటు. * రాయదుర్గ – శ్రీనివాస రేడియో హౌస్, 8/192, మెయిన్ బజారు. * సికింద్రాబాద్ – జయ సైకిలు మార్టు. * తాడేపల్లిగూడెం – నవయుగ ట్రేడర్సు, విజయ టాకీస్ సెంటరు. * తణుకు – వెంకటేశ్వర రేడియో హౌస్. * తిరుపతి – పైలెట్ రేడియో హౌస్, 239 నేతాజీ రోడ్. * విజయనగరం – నేషనల్ ఎలక్ట్రానిక్స్, అమంచవారి స్ట్రీట్. * విజయవాడ – జె. కె. ఎలక్ట్రానిక్స్, ప్రకాశం రోడ్: అసోసియేటెడ్ కమ్యూనియర్ కార్పొరేషన్, గాంధీనగర్. విశాఖపట్టణం – పైజాగ్ యూనివర్సల్ స్టోర్సు, మెయిన్ రోడ్. * వరంగల్ – సిటీ ఎలక్ట్రానిక్స్.

నేటి వాణి

బుధవారం ఫిబ్రవరి - 24

విజయవాడ

ఉ॥ 7-15 ఎస్. దాలవందర్: వీణ మ॥ 12-05 చిత్రతరంగిణి 12-30 వీరికృషి మీకు తెలుసా ? రూపకం, రచన: ఉషశ్రీ, 2-01 అలీ హుస్సేన్, కల్యాణీరాయ్: షెహనాయ్, పిఠాపురం యుగళం.

సా॥ 5-30 జి. జానకీరమణ, 6-15 చిత్తూర్ వి. జయరాం 6-30 జానపద గేయాలు 7-15 అరటి మొక్కలను నాటుట ప్రసంగం,ఆరటిలో నానుభవం-పరిచయం, 9-15 పంచేంద్రియజ్ఞాన వి స్తృతి - ప్రసంగం పంతరావు వెంకటరావు 10-00 జి. జానకీ రమణ.

హైదరాబాద్-ఎ

ఉ॥ 7-15 చిత్రసీమ, 7-30 శైలజామహాబలేశ్వర్‌కర్, 8-30 కర్ణాటక బాలసుబ్రహ్మణ్యం, మ॥ 11-45 తపోవనం: నాటిక, రచన: కె. అన్నాజీ శర్మ, 1-00 లోకమాత-రూపకం, కాలం కదిలింది-కథానిక, సా॥ 6-30 వ్యవసాయ పంటలు-ధాన్యాల నేకరణ విధానం-ప్రసంగం, గర్విణీ స్త్రీలు-ప్రసంగం, 2-15 ప్రసంగం, 7-30 చిత్రసీమ, 7-45 తిన్నడు-నాటిక, 8-15 జానపద గేయాలు, 9-15 చిత్రసీమ.

హైదరాబాద్-బి.

ఉ॥ 6-45 బిస్మిల్లాఖాన్: షెహనాయ్, 7-45 చిత్రసీమ 8-15 హిందుస్థానీ సంగీతం 8-30 లలిత సంగీతం 8-45 ఫిల్మిగానే సా॥ 6-00 కర్ణాటక సంగీతం 6-45 చిత్రసీమ 7-15 చర్చ 7-30 ఫిల్మిగానే 7-45 పాశ్చాత్య సంగీతం.

మద్రాస్-ఎ

ఉ॥ 6-45 శీర్కాళి గోవిందరాజన్, 7-30 నేదునూరి కృష్ణమూర్తి, 8-45 చిత్రగానం, 9-15 గీతమంజరి, నాట్యసంగీతం, శివశక్తి నటనం, సమర్పణ: హుతంగి, సరోజ, సంగీతం: జి. కె. పొన్నమ్మాళ్, 9-30 జి. కనకవల్లి: వయొలిన్, 10-00 వింజమూరి వరదరాజ అయ్యంగార్, 10-30 మధుర సంగీతం. సా॥ 6-45 చిత్రగానం, 8-30 ఇళైక్కోలం: సమర్పణ: కె. ఎస్. ప్రకాశరావు, 8-55 ఈ మాసపు పాట 9-30 చిటుంచికేట్టవై.

మద్రాస్-బి

ఉ॥ 7-15 సంగీతమంజరి: దర్మవరం స్వామినాథన్, మ॥ 1-00 పాశ్చాత్యసంగీతం సా॥ 6-30 భావకవి-నాటిక, రచన: వి.ఆర్. నార్ల, 8-15 లయవిన్యాసం, సమర్పణ: శ్రీ జయగణేశ్, తాళవాద్యవిద్యాలయ, 9-30 ఆంగ్లంలో గోష్ఠి.

కేరళలో కూలీల కొట్లాట : 17 మందికి గాయాలు

కొట్టాయం. ఫిబ్రవరి 22— వైకాంత సమీపంలోని వెల్లూటలో ఒక పొలం తగాదాలో మార్క్సిస్టులు, నాన్ మార్క్సిస్టుల మధ్య జరిగిన కొట్లాటలో 17 మంది వ్యవసాయ కూలీలు, పొలం యజమాని గాయపడ్డారు.

భర్గపూర్‌లో రచయిత మృతి

భర్గపూరు, ఫిబ్రవరి 22— ఇటీవల భర్గపూర్‌లో స్థానిక ప్రముఖ రచయిత శ్రీ బస్పిలి జానకిరాము పట్నాయక్ తన 60వ ఏట ఇక్కడి రైల్వే హాస్పిటల్‌లో మరణించారు.

ఈయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు మనుమరాండ్రు వున్నారు.

లయన్స్ క్లబ్ విశిష్ట సేవలు

శ్రీకాకుళంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 22— ప్రజాకళ ప్రయోజనాలు, శాంతి, అభ్యుదయం, సాంఘికనాయం దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అందాలనిముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ లయన్స్‌క్లబ్‌లో అన్నారు.

పేదప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి లయన్స్ క్లబ్ చేస్తున్న కృషిని ఆయన శ్లాఘించారు.

మన సంప్రదాయాలకు కట్టుబడి, వాటిని పటిష్ఠం చేయడం మన బాధ్యత అనికూడ ముఖ్యమంత్రి చెప్పారు.

మన మహానాయకులు పాటుపడిన లక్ష్యాన్ని సాధించడానికి, రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అందరు పాటుపడాలనికూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తిచేశారు.

హుజూరాబాద్‌లో కుటుంబ నియంత్రణ

హుజూరాబాద్, ఫిబ్రవరి 22 — ఇటీవల కరీంనగరం జిల్లా హుజూరాబాద్‌లో ట్యూబెక్టమీ శిబిరానికి కలెక్టరు శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యన్ స్థానిక సివిల్ అసువత్రిలో ప్రారంభోత్సవం చేశారు.

పంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ పి. జనార్దనరెడ్డి, జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ సయ్యద్ సర్‌ఫరాజ్‌ఖాన్, సర్పంచ్ శ్రీ వి. జగన్నాథనాయుడు సభలో ఉపన్యసించారు.

శ్రీ సుధాకరరెడ్డి కూడా ప్రసంగించిన విదుట శ్రీ పి. ప్రభాకరరావు వందన సమర్పణం చేశారు.

ఇండియానుంచి 104 వేల డాలర్ల విలువైన 'అసంబ్ ఆసాహి' వాటర్ మీటర్లను కొనుగోలు చేయడానికి దక్షిణ వియత్నాం ఆర్డర్ ఇచ్చినట్టు కొచ్చిన్ వార్త.

"ఆస్తి హక్కు రద్దుచేసే ఆలోచన లేదు"

తెనాలి బహిరంగ సభలో శ్రీ రఘురామయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఫిబ్రవరి 22— దళిత వర్గాలను, సామాన్యుని పరిస్థితులు మెరుగు పరచడానికి అవకాశం కలిగించే సాంఘిక, సాంస్కృతిక విప్లవాన్ని తీసుకురాగలిగింది శ్రీమతి ఇందిరా గాంధి ఒక్కరేనని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నిన్న ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

సుమారు లక్షమంది హాజరైన ఈ సభకు గుంటూరు జిల్లా కొత్త కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ సూతంపాటి జోనస్ అధ్యక్షత వహించారు.

శ్రీ రఘురామయ్య తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, శ్రీ నెహ్రూకు నుస్తీచేసి నప్పుడు, సిండికేట్ నాయకులు తిరుపతిలో సమావేశమై, తమకు కీలుబొమ్మగా వుండే వ్యక్తిని ప్రధానిని చేయాలని ప్లానువేశారని, కాని, శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వారి బంధనాల నుంచి బయటపడి, తన వ్యక్తిత్వాన్ని రుజువుచేసుకున్నారని చెప్పారు.

శ్రీ శాస్త్రి మృతిచెందిన తదవాత మహిళను ప్రధానిగా చేస్తే మంచిదని భావించారని, కాని, త్వరలోనే వారి భ్రమలు తొలగిపోయాయని అయన చెప్పారు.

జాతీయ ఫ్రంట్ అభ్యర్థి శ్రీ జూపూడి యజ్ఞనారాయణ కులతత్వాన్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారని, అందుకు ఆశ్చర్యరంగా, శ్రీ సంజీవరెడ్డి పేర్లను ఉపయోగించుకుంటున్నారని శ్రీ రఘురామయ్య ఆరోపించారు.

కమ్యూనిస్టు, హార్డ్‌కోర్ పార్టీల అభ్యర్థుల విషయం ప్రస్తావించి, మార్క్సిస్టుల అక్రమ పరిపాలన, దౌర్జన్య వాతావరణాల్ల పశ్చిమ బెంగాల్‌లో ఇప్పుడు అశాంతి, దౌర్జన్య పరిస్థితులు ఏర్పడ్డాయని అయన చెప్పారు. ఇందిరా గాంధి విధానాలను, నాయకత్వాన్ని బలపరుస్తూ తన అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్టులు వ్యతిరేకించడంపట్లఆశ్చర్యం వెలిబుచ్చి, సోషలిస్టు భావాలుగల ఓటర్లను చీల్చడంద్వారా ప్రంటు అభ్యర్థికి ఉపయోగపడుతున్నారని అయన విమర్శించారు.

వ్యక్తిగత విభేదాలవల్లకాక, సిద్ధాంత ప్రాతిపదికపై పార్టీలో చీలిక వచ్చిందని అయన వివరించారు.

ఆస్తి హక్కు సమస్య

కొత్త కాంగ్రెసు ఆస్తి హక్కులను రద్దుచేయబోతున్నదని ప్రంటు పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని శ్రీ రఘురామయ్య ఖండించారు. అస్తులపై పరిమితి విధించాలని మాత్రమే కొత్త కాంగ్రెసు కోరుతున్నదని, పరిమితి లోపల ఉన్నవారి ఆస్తిని అంటుకోమని అయన చెప్పారు. సాంఘిక, ఆర్థిక న్యాయం చేకూరడానికి అస్తులపై పరిమితి అవసరమన్నారు. ధనికులు మరింత ధనికులు కావడాన్ని పేదలు మరింత పేదలు కావడాన్ని ప్రజలు ఇంక ఏ మాత్రం సహింపరని శ్రీ రఘురామయ్య అన్నారు.

త్వరగా శాంతియుతంగా మార్పులుతీసుకు రాకపోతే, దౌర్జన్యపూరిత విప్లవం తప్పదని అయన చెప్పారు.

నిరుద్యోగులకు జోనస్ ఇవ్వాలని అయన సిఫారసుచేశారు.

శ్రీ నన్నపనేని వెంకటరావు స్వాగతం చెప్పారు.

గుంటూరు జిల్లా కొత్త కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు, శాసన సభ్యులు శ్రీ ఎ. రామిరెడ్డి, శ్రీ అవుత సుబ్బారెడ్డి, శ్రీరాములు, శ్రీ బి.ఎల్. సుందరరావుకూడా సభలో ప్రసంగించారు.

శ్రీ అల్లోటు రత్నకవి పద్యరత్నాలను చదివారు. శ్రీమతి కాసుమాసు పుష్పావతి ప్రార్థనగీతం పాడారు.

అంతకుముందు ఫార్వర్డ్‌బ్లాకు నాయకుడు శ్రీ హేమంతకుమార్ బసుమృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానాన్ని ఆమోదించారు.

తెనాలి కోపరేటివ్ అర్బన్‌బ్యాంకి అధ్యక్షుడు శ్రీ అలపాటి ధర్మారావు వందన సమర్పణ చేశారు.

సభకుముందు శ్రీ రఘురామయ్యకు పట్టణ ముఖ్యులకు ఘనస్వాగతం ఏర్పాటుచేశారు.

సన్మానం

తెనాలి, ఫిబ్రవరి 21— స్థానిక మునిసిపల్ రిక్రియేషన్ క్లబ్బువారు నిన్న కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యకు క్లబ్బు ఆవరణలో సన్మానించారు.

సన్మాన సభకు రాజ్య సభ సభ్యులు శ్రీ చెదిగళ్ళ సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ బండ్ల పుల్లయ్య జాతీయ జెండాను ఎగురవేశారు.

కేంద్ర,రాష్ట్ర, స్థానిక ప్రభుత్వోద్యోగుల మధ్య పున్న జీతాల తేడాలను తొలగించవలసినదిగా ప్రధాన మంత్రిని కోరారు.

క్లబ్బు సెక్రటరీ శ్రీ కె. ఆర్. మోహనరావు వందన సమర్పణం చేశారు.

కేరళలో సర్పంచుల అభ్యర్థులకు జనసంఘం మద్దతు

కోట్టాయం, ఫిబ్రవరి 22— కేరళ నుంచి లోకసభకు జరిగే మధ్యంతరం ఎన్నికలలో తమ పార్టీ మద్దతు లభించగల సర్పంచుల అభ్యర్థుల పేర్లను జనసంఘం రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు నిన్న ప్రకటించింది.

కేరళ యూనివర్శిటీ వైస్-చాన్సలర్ డాక్టర్ జార్జిజాకబ్ విద్యా సంస్థలలో ట్రేడ్ యూనియనిజం స్థానాన్ని పొందితే విద్యా ప్రమాణాలు క్షీణించి పోగలవని హెచ్చరించినట్టు కొట్టాయం వార్త.

నర్సరావుపేటకు ప్రత్యేక రైళ్లు

కోటప్పకొండ తిరునాళ్ళ సందర్భంగా

విజయవాడ, ఫిబ్రవరి 22— శివరాత్రి పండుగ సందర్భంగా కోటప్ప కొండ వద్ద జరిగే ఉత్సవ వేడుకలను తిలకించడానికి వెళ్లే యాత్రికులు భక్తుల సౌకర్యార్థం గుంటూరు నుంచి, దొనకొండనుంచి నర్సరావుపేటకు ఈ నెల 23, 24 తేదీలలో ఈ క్రింది వేళలలో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు ఒక ప్రకటన చేశారు. గుంటూరునుంచి రెండు ప్రత్యేక రైళ్ళు నర్సరావుపేటకు 23వ తేదీ ఉదయం 6-30 గంటలకు మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరుతాయి.

అదేరోజు ఉదయం 6-30 గంటలకు దొనకొండ నుంచి గుంటూరుకు ఒక స్పెషల్ పైలయిట్ బయలుదేరుతుంది. అది పగలు 11-30 గంటలకు గుంటూరు చేరుతుంది.

కోటప్పకొండకు వెళ్లే యాత్రికుల రద్దీని తగ్గించడానికి 23 వ తేదీ రాత్రి 12 గంటలకు గుంటూరునుంచి ఒక ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారు. ఈ రైలు రాత్రి రెండు గంటలకు నర్సరావుపేట చేరుతుంది. ఉదయం 5-30 గంటలకు దొనకొండ చేరుతుంది.

24 వ తేదీ ఉదయం 6-30 గంటలకు ఒక స్పెషల్ రైలు గుంటూరునుంచి నర్సరావుపేటకు బయలుదేరుతుంది. అది ఉదయం 8-30 గంటలకు నర్సరావుపేట చేరుతుంది.

24 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు నర్సరావుపేటనుంచి గుంటూరుకు ఒక స్పెషల్ రైలు బయలుదేరుతుంది. 10-30 గంటలకు గుంటూరు చేరుతుంది.

పశ్చిమగోదావరిలో శివరాత్రి ఉత్సవాలకు స్పెషల్ బస్సులు

ఏలూరు, ఫిబ్రవరి 22—మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 22 వ తేదీన ఏలూరు నుంచి బలివె, పట్టిసీమ, మమ్మిడివరం, అకుంట, గరగపర్రు, ప్రాంతాలకు వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం ఆర్. టి. సి. నంద్య స్పెషల్ బస్సులను నిర్వహిస్తున్నట్టు పశ్చిమగోదావరి డివిజనల్ కంట్రోలర్ శ్రీ జి. ప్రభాకరగుప్త ఒక ప్రకటన చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో డాక్టర్ల కొరత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఫిబ్రవరి 22—రాష్ట్రంలో వైద్య విద్యలో పట్టభద్రులై నిరుద్యోగులైన వారు పెక్కుమంది వుండగా శ్రీకాకుళం జిల్లాలోనే మెడికల్ ఆఫీసర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు పోస్టులు 35 ఖాళీగా వుండడం చాలా విచారకరమని, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి పరచుతున్నట్టు గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలో వైద్య సదుపాయాలపట్ల అలక్ష్యం చేస్తున్నందుకు ప్రజలు ఆందోళన పడుతున్నట్టు తెలుస్తున్నది.

శ్రీకాకుళం జిల్లాలో వైద్యుల కొరత ఏర్పడడానికిగల కారణాలు ఏమిటో ప్రభుత్వానికే తెలియాలని పలువురు విమర్శిస్తున్నారు.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఫిబ్రవరి 22—

వెండి 1 కిలోగ్రాము	565-00
10 గ్రాములు	5-70
కొబ్బరి కాయలు (1000)	
విజయవాడలో	650-00
పాలకొల్లులో	600-00
అమలాపురంలో	550-00
(ధాన్యం కొత్తవి)	
అక్కుల్లు (కొత్తవి) 100 కి. గ్రా.	54-66
నెంబర్లు	64-00
బియ్యం	
అక్కుల్లు 100 కి. గ్రా	88-00
నెంబర్లు	108-00
అపరాలు	
కందులు	88-00
మినుములు (కొత్తవి)	134-00
పెసలు (కొత్తవి)	104-00
శనగలు (దేశవాళి)	100-00
వేడుశనగకాయ	—
వేడుశనగ పప్పు	—
వేడు శనగనూనె	445-00

మద్రాసు మార్కెట్టు (ఓపెనింగ్)

మద్రాసు, ఫిబ్రవరి 22—

వేడుశనగపప్పు (కోరమాండల్)	176-00
వేడుశనగపప్పు	168-00
వేడుశనగనూనె	428-00
వేడుశనగపిండి	40-50
ఆముదం నూనె	340-00

పెరోల్‌పై శంకరరావు విడుదల

వరంగల్లు నియోజవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థి

వరంగల్లు, ఫిబ్రవరి 22—కేసు విచారణ సందర్భంగా జైలులోవుండి వరంగల్లు లోకసభ నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ చాగంటి శంకరరావును ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పెరోల్‌పై విడుదల చేసింది.

విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డితో పాటు శ్రీ శంకరరావును పోలీసులు కొంతకాలం క్రితం మద్రాసులో అరెస్టుచేశారు. ఒక కుట్రకేసులో ఆయన నిందితుడు.

పెరోల్ కాలంలో శ్రీ శంకరరావు పోలీసు కాపువలలో వుంటారు.

"తుపాకికి ఓటు వేయండి"

తన ఎన్నికల చిహ్నం తుపాకి కాక పోయినప్పటికీ వరంగల్లు లోకసభ స్థానంలో పోటీచేస్తున్న విప్లవ కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి తరపున "తుపాకికి ఓటు వేయండి" అని ప్రచారం జరుగుతున్నది.

తుపాకి బొమ్మవేసి, శ్రీ శంకరరావుకు ఓటువేయవలసిందని కోరుతూ పోస్టర్లు ఆ నియోజక వర్గంలో కనిపించాయని యు. ఎస్. ఐ. విలేకరి తెలియజేశారు.

త్రిచూర్ సమీపానగల మణ్ణుతిలో కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఒక నెల రోజులలో పనిచేయడం ప్రారంభించగలదని కొట్టాయం వార్త.

చిన్న పొలాలు, గుడిశలకు ఘోర ప్రమాదం

ఇందిరా గాంధి ప్రభుత్వ విధానంవల్ల సామాన్య పౌరుడికి దెబ్బ

స్వతంత్ర పార్టీ జనరల్ సెక్రటరీ డా॥ ఆర్. సి. కూపర్ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో రాజ్యాంగములో పొందుపరచబడిన ప్రధాన హక్కులను గురించి శ్రీమతి ఇందిరా గాంధి చెబుతున్న కుంటి వ్యాఖ్యానాలకు మోసపోవద్దని భారత ప్రజలను హెచ్చరించారు.

పేద ప్రజల పొలాలు, గుడిశలను రక్షించటానికి స్వతంత్ర పార్టీ అవలంబించిన విధానం తన పార్టీ కి వ్యతిరేకంగా మొదలుపెట్టిన "అబద్ధాలతో నిండి ప్రజలను మోసగించగల దుష్ప్రచారము"ని శ్రీమతి ఇందిరా గాంధి ప్రతి ఎలక్షన్ మీటింగులో ఖండిస్తూ చెబుతున్నదని డా॥ కూపర్ అన్నారు. రాజ్యాంగమును సవరించి తన స్వంత లాభానికై వ్యక్తిగత అధికారాన్ని ఏదో విధంగా నిలబెట్టుకోవటానికి ఎత్తులు వేస్తున్నదన్నారు.

ప్రాథమిక హక్కులను ఉపసంహరించడానికి మరియు/లేక ఆస్తిని గురించిన హక్కులను మార్చడానికి వీలుగా రాజ్యాంగమును సవరించడానికి కావలసిన అధికారానికై శ్రీమతి ఇందిరా గాంధి తాపత్రయపడుతున్నట్టుగా చాలా నెలల క్రిందట మొట్టమొదటగా స్వతంత్ర పార్టీ వెల్లడిచేసిన విషయం అందరికి తెలిసిందే. ఆ తర్వాతనే మిగతా పార్టీలవారు మేలుకొని సామాన్య పౌరుడి చిన్న పొలాన్ని, అతని చిన్న గుడిశను అతనికి కాకుండా చెయ్యడానికి శ్రీమతి గాంధి పన్నుతున్న పన్నాగాలను విమర్శించ ప్రారంభించారు.

శ్రీమతి ఇందిరా గాంధి తప్పు చేసిన మన స్వతంత్రం కలిగి ఉండడంవల్ల స్వతంత్ర పార్టీ విమర్శన చాలా చికాకుపడుతున్నదని డాక్టర్ కూపర్ అన్నారు. దేశంలోని పల్లెప్రజలు, పట్టణ వాసులకు వారి స్వంత ఆస్తిని, వ్యక్తిగత స్వేచ్ఛను లాగివెయ్యడానికి అధికారంలో వున్న కాంగ్రెసు పార్టీ చేస్తున్న ప్రయత్నాలను గురించి స్వతంత్ర పార్టీ నచ్చచెప్పడం ఇందిరా గాంధికి కంటకంగా ఉన్నదన్నారు. వాక్స్వాతంత్రం, పౌర హక్కులు, ప్రధాన మానవ హక్కులు, మత స్వేచ్ఛ అన్నీ మంట గలిసిపోతున్నాయి. శ్రీమతి ఇందిరా గాంధి రూలింగ్ కాంగ్రెసు పార్టీ రాజ్యాంగమునుంచి ప్రాథమిక హక్కులను తీసివెయ్యడానికి పార్లమెంటుకు అధికారం ఇవ్వాలని చేస్తున్న ప్రయత్నాల ఫలితమేమిటో మామూలు పౌరుడికే కాక, చాలా మంది చదువుకున్నవారికి కూడా బాగా తెలుసు. అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన షెడ్యూలు కులాలు, స్త్రీలు-యొక్క హక్కులను కూడా శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ పార్టీ లో ఏమాత్రం భద్రత లేదని అందరికి తెలిసిన విషయమే. ఆమె మభలాలు అడ్డువస్తే వాళ్ళు పూర్తిగా నలిగిపోతారని గుర్తుంచుకోవాలి.

ఆమె ఉద్దేశాలవల్ల సామాన్య పౌరుడికి కలిగే నష్టాన్నిగురించి మాట్లాడుతూ, 'ఆస్తి' అంటే కేవలం ధనవంతుల భాగ్యమని, కాని, రాజాధిపుల ప్రివీపర్సులని కాని అనుకోరాదని డాక్టర్ కూపర్ అన్నారు. "ఆస్తి"అంటే పేద రైతుయొక్క కొద్దిపాటి పొలం, కొలు హక్కు, చిన్న పల్లెటూరి దుకాణం, ఫ్యాక్టరీ కార్మికుడు లేక ఆఫీసుజవానుయొక్క ప్రావిడెంట్ ఫండ్, జీవిత బీమా పాలసీలు, ఎంతమొత్తమైనాచిన్నతరహాలో పొదుపుచేసుకున్న సొమ్ము, బ్యాంకు డిపాజిట్లు, ప్రభుత్వసెక్యూరిటీలు-ఇంకా పేద ప్రజల వ్యక్తిగతమైన దైనందిన జీవితంలో కావలసిన పాత్రలు కూడానని గ్రహించాలి. పెద్ద పారిశ్రామికవేత్తలు లేక ధనవంతుల కంటె కూడా సామాన్యపౌరుడు తన ఆస్తిపట్ల తనకుగల హక్కులను సంరక్షించుకోవడం చాలా ముఖ్యం.

ఈ వ్యవహారంలో రూలింగ్ కాంగ్రెసులో కమ్యూనిస్టులు కూడా చేతులు కలిపారంటే ఆశ్చర్య మేమీ లేదన్నారు డాక్టర్ కూపర్. ఎందుకంటే శ్రీమతి ఇందిరా గాంధి రూలింగ్ కాంగ్రెసు పార్టీలో కమ్యూనిస్టులు కూడా చొరబడ్డారు. ఆస్తిపట్ల ప్రాథమిక హక్కు అంటూ లేని చాలా కమ్యూనిస్టు దేశాలలో ఉదాహరణకు సామాన్య మానవులు తమ టాక్సీలను కోల్పోయారు. దుకాణదారులు తమ దుకాణాలను పోగొట్టుకున్నారు. వ్యవసాయదారులు తమ పొలాలను నిన్న వదులుకున్నారు. ట్యాంకు డిపాజిట్లు నిరాకరించబడినాయి. ఆ తరువాత ఒరిసంగ ప్రభుత్వానికి ప్రజలు కేవలం దాసులై పోయారు.

రాజ్యాంగాన్ని సవరించడానికి జరుగుతున్న ప్రయత్నాలను నిరోధించవలసిందిగా సామాన్య పౌరుని ముఖ్యంగా చిన్న రైతును, ఫ్యాక్టరీ కార్మికుణ్ణి ఉద్దేశించి డాక్టర్ కూపర్ హెచ్చరించారు. ఇప్పటికే అనేక సవరణం ద్వారా మన ప్రాథమిక హక్కులు చాలవరకు నిర్వీర్యమైపోయాయి. కమ్యూనిస్టులు మరియు రూలింగ్ కాంగ్రెసు పార్టీ ఇప్పుడు వాటిని పూర్తిగా బుట్టదాఖలుచేయడానికి పూనుకొన్నది. ప్రాథమిక హక్కులపై దాడిచేయడం మన ప్రజాస్వామికం మీద దెబ్బతీయడమన్నమాటే. ఈ పద్ధతిలో ధనవంతులు మాత్రమేకాక ముఖ్యంగా కోట్లకొలది పేదప్రజలు నలిగిపోతారు.

ఒక సారి రాజ్యాంగాన్ని సవరించడానికి, ఆస్తిపట్ల ప్రాథమిక హక్కును, మరి ఆ మాటకు వస్తే ఏ ఇతర ప్రాథమిక హక్కును కూడా తగ్గించడానికి శ్రీమతి ఇందిరా గాంధికి అధికారమిస్తే సుప్రీంకోర్టు మరియు హైకోర్టులు శక్తివిహీనమైపోతాయి. న్యాయమైన పరిహారాన్ని ఇవ్వడానికి కాని వ్యక్తి స్వాతంత్ర్యాన్ని సంరక్షించడానికాని ఈ కోర్టులకు ఎటువంటి అధికారం ఉండదు. అందువల్ల భారత దేశపు సుప్రీంకోర్టు యదల తగినంత గౌరవంకలిగి వుండడం చాల అవసరం.

అయితే, శ్రీమతి గాంధి మరియు ఆమె సహచరులు బుద్ధి పూర్వకంగా ఆ గౌరవాన్ని మంటకలుపుతున్నారు. న్యాయస్థానాలు మాత్రమే మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షింపగల్గుతాయన్నారు. డాక్టర్ కూపర్.

శ్రీమతి గాంధి కాంగ్రెసు పార్టీ చెబుతున్న కల్లబొల్లి కబుర్లకు మోసపోవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు. పౌరుల ఆస్తిని లాగివెయ్యడానికి కావలసిన అధికారం కేవలం ధనవంతులమీద, రాజాధీశుల మీదమాత్రమే ఉపయోగిస్తామని మాటమాటికి చెప్పడం వల్ల ఏమీ ప్రయోజనం లేదు. ఒక్కసారి ప్రధాన మంత్రికి, ఆమె సహచరులకు అధికారం హస్తగతంచేసిన తదవాత అది దేశంలోని అతి సామాన్యుడి మీద కూడా నిర్దాక్షిణ్యంగా ప్రయోగించబడుతుంది. సుప్రీంకోర్టు శక్తిహీనం చెయ్యబడుతుంది.

ఇటీవల రాజకీయ నాయకులు వారి బాధ్యతల పట్ల ఎట్టి శ్రద్ధ చూపడం లేదని డా॥ కూపర్ అన్నారు. రాజకీయవాదులు వాగ్దానాలు చెయ్యడం మాత్రం జరుగుతున్నదని వాటిని నిలబెట్టుకోవడానికి ఏ మాత్రం ఆసక్తత చూపించడం లేదని అయన అన్నారు. ఈ పరిస్థితులలో ఏ రాజకీయ నాయకుణ్ణి కూడా ఎంత అధికారంలో వున్న సామాన్య మానవులు తమ టాక్సీలను కోల్పోయారు. దుకాణదారులు తమ దుకాణాలను పోగొట్టుకున్నారు. వ్యవసాయదారులు తమ పొలాలను నిన్న వదులుకున్నారు. ట్యాంకు డిపాజిట్లు నిరాకరించబడినాయి. ఆ తరువాత ఒరిసంగ ప్రభుత్వానికి ప్రజలు కేవలం దాసులై పోయారు.

రాబోయే ఎన్నికలలో పల్లెప్రజలు, పట్టణ వాసులుకూడా మొట్టమొదటినుంచి రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను సంరక్షించడానికి కంకణం కట్టుకున్న స్వతంత్రపార్టీకి ఓటు నియ్యవలసిందిగా డాక్టర్ కూపర్ కోరుతున్నారు. స్వతంత్రపార్టీ యావద్భారత ప్రజానీకానికి నిరంతరించిన ఈ ముఖ్య విషయంలో సుస్పష్టమైన వైఖరిని వహించింది.

జరుగబోయే ఎన్నికలలో శ్రీమతి ఇందిరా గాంధి రూలింగ్ కాంగ్రెసు పార్టీ మరియు సామాన్య మానవుడి ప్రాథమిక హక్కులను లాగివెయ్యడానికి ప్రయత్నిస్తున్న తతిమా పార్టీలను తప్పనిసరిగా ఓడించవలసిందిగా ఆయన అర్థిస్తున్నారు. ప్రతి వ్యక్తి, ఎంత బీదవాడైనా, తక్కువ స్థితిలో ఉన్న జాతీయ సౌభాగ్యాన్ని ఉత్పత్తిచేయడంలో సహకరిస్తున్నాడు. భూమిని దున్ని పండించడంద్వారా రైతు దేశానికి సేవచేస్తున్నాడు. చిన్నదుకాణదారుడు దుకాణం పెట్టి దేశానికి తోడ్పడుతున్నాడు. దేశంలోని ఈ సామాన్య ప్రజలను, వారి పిల్లలను, రాబోయే తరాన్ని నిరంకుశ ప్రభుత్వానికి దాసులు కాకుండా కాపాడడం ఎంతో అవసరం.

ఇంటర్నేషనల్ ఫేర్స్ & ఎగ్జిబిషన్స్

విదేశాలలో-ఏప్రిల్-జూన్, 1971.

ఇండియన్ ఎగ్జిబిషన్,
జెద్ద [సౌదీ అరేబియా]
—మే, 1971

5వ బ్రిటిష్ కొలంబియా ఇంటర్‌నేషనల్ ట్రేడ్ ఫేర్, వాన్‌కూవర్ [కెనడా]
—జూన్ 2-12, 1971

స్వీడిష్ ఇంటర్‌నేషనల్ ట్రేడ్ ఫేర్,
గోతెన్‌బర్గ్ [స్వీడన్]
—మే 7-16, 1971

టోకియో ఇంటర్‌నేషనల్ ట్రేడ్‌ఫేర్
టోకియో [జపాన్]
—ఏప్రిల్ 16- మే 5, 1971

బుడాపెస్టు ఇంటర్‌నేషనల్‌ఫేర్
బుడాపెస్టు [హంగరీ]
—మే-21 నుంచి మే 31, 1971 వరకు

పై ప్రదర్శనములలో పాల్గొనదలచినవారు వివరములకు (ఒక్కొక్క ప్రదర్శనమునకు విడివిడిగా) క్రింది అడ్రసుకు వ్రాయవలెను.

డైరెక్టర్ ఆఫ్ ఎగ్జిబిషన్స్,
మినిస్ట్రీ ఆఫ్ ఫారిన్ ట్రేడ్,
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా,
ఉద్యోగ్ భవన్, మౌలానా ఆజాద్ రోడ్,
న్యూఢిల్లీ-11.

davp-70/701

ఈ కాఫీ ఒక కప్పు మంచి కాఫీని తయారుచెయ్యమని పిలుస్తోంది... ...మిమ్మల్ని!

ఈ మంచి కాఫీని మంచి రుచితో తయారుచెయ్యడానికి రెండు నిమిషాలు వినియోగించండి!

Model courtesy: AIR INDIA

పోల్‌సన్స్ ఫ్రెంచి కాఫీ

సుంకు గిర్జిత్పురంలో, మంచి సువాసనలో, ఉన్న కాఫీని ఇస్తుంది ఎంతో గర్వంగా చేయబడి!

gverest/18/PL/Tel.



దశావతారాలు [ఇటీవల కాశ్మీర్‌లో ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ, శ్రీమతి ఇందిరా గాంధి "నేను కాశ్మీర్ పుత్రికను" అని చెప్పుకున్నారు]

కేరళలో ఎన్నికల కార్యక్రమం మార్పు : మార్చి 6, 9 తేదీలలో జరపాలని రాష్ట్రప్రభుత్వం సిఫారసు

త్రివేంద్రం, ఫిబ్రవరి 22—

కేరళలో లోకసభ మధ్యంతరం ఎన్నికలను వచ్చే మార్చి 6, 9 తేదీలలో జరపవచ్చునని కేరళ ప్రభుత్వం ఎలెక్షన్ కమిషన్‌కు సిఫారసుచేసింది.

ఈ ఎన్నికలు మార్చి 3, 6 తేదీలలో జరపాలని మొదట నిర్ణయించారు.

ఈ విషయాన్ని ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నేటి ఉదయం ఇక్కడ ప్రకటించారు.

ఉద్యోగులు ఇటీవల చేసిన సమ్మె దృష్ట్యా ఎన్నికలు కొద్దిరోజులు వాయిదా వేయవలసిన అవసరం రావచ్చునని శ్రీ మీనన్ ఇంతకుముందు ఎలెక్షన్ కమిషన్‌కు తెలియజేశారు.

ఉద్యోగులు నిన్న సమ్మె విరమించారు. సమ్మె విరమించి ప్రభుత్వోద్యోగులు, ఉపాధ్యాయులు నేటి ఉదయం పనికి హాజరు కావడంతో, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు సూమూలుగా పనిచేయడం ప్రారంభించాయి.

ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడం ప్రారంభించి నప్పటినుంచి పనిచేయకుండా పోయిన సచివాలయం భవనంమీద వున్న గడియారంకూడా పనిచేయడం ప్రారంభించింది.

మలబార్ ప్రాంతం ఎన్. జి. ఓ. లలో చీలిక

కోజికోడ్, ఫిబ్రవరి 22 — సమ్మె విరమించాలని రాష్ట్ర కార్యాచరణ మండలి చేసిన నిర్ణయంవల్ల, మలబార్ ప్రాంతంలోని ఎన్. జి. ఓ.లలో చీలిక ఏర్పడింది.

ఎన్. జి. ఓ.ల జిల్లా సంఘాలు, కొన్ని ఉపాధ్యాయులసంఘాలు, రాష్ట్ర నాయకత్వం ఉద్యోగులకు ద్రోహంచేసిందని ఆరోపించగా, మరికొన్ని ఎన్. జి. ఓ. ల, ఉపాధ్యాయుల సంఘాలు ఒప్పందం కుదిరినందుకు హర్షం వెలిబుచ్చాయి.

కోజికోడ్‌లో గత రాత్రి జరిగిన కార్యాచరణ మండలి సమావేశం గందరగోళంలో ముగిసింది. పరస్పరం విమర్శలు చేసుకున్నారు.

ఒప్పందాన్ని ఆమోదిస్తూ ఆ సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించినట్టు సంయుక్త మండలి వర్గాలు తెలియజేయగా రాష్ట్ర నాయకత్వం చర్యను విమర్శిస్తూ సమావేశంలో తీర్మానించినట్టు ఎన్.జి.ఓ.ల సంఘ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఒప్పందానికి వ్యతిరేకంగా కన్నూర్‌లో కొంతమంది ఎన్.జి.ఓ.లు ప్రదర్శన జరిపారు.

శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

కన్నూరు, ఫిబ్రవరి 22— నిన్న విరమించిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె విజయవంతమైనదని మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అన్నారు.

తాత్కాలిక సహాయం క్రింద నాలుగు కోట్ల రూపాయలకు మించి ఇవ్వనని పట్టబట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అయిదు కోట్ల రూపాయలకుపైగా ఇవ్వడానికి అంగీకరించిందని, ఆ మేరకు సమ్మె జయప్రదమైనదని ఆయన అన్నారు.

గత రాత్రి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నంబూద్రిపాద్ ఈ విషయం చెప్పారు.

శ్రీ మహ్మమద్ కోయా ప్రకటన

కొచ్చిన్, ఫిబ్రవరి 22 — ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన ఉన్న అభివృద్ధి శక్తులను బలపర్చవలసిన అవసరం గురించి కేరళ విద్యా శాఖ మంత్రి శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా నిన్న ఇక్కడ నొక్కి చెప్పారు.

ఇండియా సముద్రోత్పత్తులకు మార్కెట్లను అన్వేషించడానికి కొన్ని దూర ప్రాచ్య దేశాలలో 28రోజులపాటు పర్యటించే నిమిత్తం శ్రీ ఆర్. ఆర్. మీనన్ నాయకత్వాన నలుగు సభ్యులతో కూడిన ప్రతినిధి వర్గం ఫిబ్రవరి 21వ తేదీన బయలుదేరినట్టు కొచ్చిన్ వార్త.

"నేటి బెంగాల్ నేరస్తులతో నిండిన నరకం"

కౌన్సిల్ మాజీ అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 22— పశ్చిమ బెంగాల్‌లో నేడున్న హింసాయుతమైన వాతావరణంలో, నిష్పాక్షిక ఎన్నికల అవకాశాన్ని గురించి మాట్లాడడం, "బుద్ధి కార్యమనే" అనిపించుకుంటుందని రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ శ్రీ ప్రతాప్ చంద్ర గుహరాయ్ ఒకప్రకటనలో చెప్పారు.

హేమంతకుమార్ బసు హత్యపట్ల "దిగ్భ్రాంతి"ని వ్యక్తంచేస్తూ, నేడు రాష్ట్రం పరిస్థితి నేరస్తులతో నిండిన "ఒక నరక కూపం"గా శ్రీ రాయ్ వర్ణించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణకు "అత్యవసర పరిస్థితి"ని (ఎమర్జెన్సీ) ప్రకటించాలనిఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు."

కార్మిక చట్టాలక్రింద 1572 మంది యజమానులపై కేసులు

హైదరాబాదు, ఫిబ్రవరి 22—కడచిన నవంబరు, డిసెంబరు మాసాలలో రాష్ట్రంలోని 1572 మంది యజమానులపై కార్మిక శాఖ ఇన్స్పెక్టర్లు రాష్ట్రదుకాణాలు, వ్యాపార సంస్థల చట్టం, కనీస వేతనాల చట్టం, మోటారు రవాణా కార్మికుల చట్టాలలోని ముఖ్యమైన నిబంధనలను ఉల్లంఘించినట్టు ఆరోపిస్తూ ప్రాసిక్యూషన్ కేసులు పెట్టారు. 826 మంది యజమానులకు శిక్షలు (జరిమానాలు) విధించడం జరిగింది.

ఉపాధ్యాయులకు సమ్మెకాలం జీతాలు

వెంటనే చెల్లించాలని శాసనమండలి సభ్యుడు శ్రీ భుజంగరావు విజ్ఞప్తి

హైదరాబాద్ ఫిబ్రవరి 22 ఆంధ్రప్రాంతంలో నిరుడు మార్చి 25 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఉపాధ్యాయులు చేసిన సమ్మెకాలాన్ని క్వాజువల్ లీవుగా గాని ప్రత్యేక సెలవుగా గాని పరిగణించి జీతాలు యివ్వాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను అమలుపరచ వలసిందిగా శాసన మండలి సభ్యుడు శ్రీ పి. భుజంగరావు ఉత్తర్వులు అమలు పరచని జిల్లా పరిషత్తులు పంచాయతీ సమితులు, మునిసిపాలిటీలకు విజ్ఞప్తిచేశారు

అనంతపురం, కర్నూలు, శ్రీకాకుళం, గుంటూరు, గోదావరి జిల్లా పరిషత్తులుకొన్ని మునిసిపాలిటీలు అనుమానాలతో ప్రభుత్వ ఉత్తర్వులు అమలుజరపక ఉపాధ్యాయులకు సమ్మెకాలం జీతాలు ఇవ్వక అవిచేశారని శ్రీ భుజంగరావు తెలియచేశారు.

గత సంవత్సరం మార్చి 17 వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఉపాధ్యాయులు చేసిన సమ్మెకాలాన్ని ఎర్న్‌డ్‌లీవుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినందుకు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి హర్షం ప్రకటించారు. ఉపాధ్యాయుల ఈ చిన్న కోర్కెను ప్రభుత్వం మన్నించినందుకు ఆయన అభినందనలు తెలియచేశారు.



డిస్ట్రిబ్యూటర్స్ : కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్.
అధరైజ్డు డీలర్లు : 1. శ్రీ రుద్రమహరనాథ్ ఇంజనీరింగ్ కం., మెయిన్‌రోడ్, విజయనగరం-1 మెయిన్ రోడ్, శ్రీకాకుళం — పాత మునిసిపల్ ఆఫీసు రోడ్, విజయవాడ — మున్సిపల్ బిల్డింగ్స్, కర్నూలు. 2. శివా ఇంజనీరింగ్ కం., స్టేషన్ రోడ్, గుంటూరు, 3. విక్టరీ ట్రేడర్స్, సుబేదార్‌పేట, నెల్లూరు. 4. లునాని కమర్షియల్ కార్పొరేషన్, పవరుపేట, ఏలూరు.

డిస్ట్రిబ్యూటర్లు : గుంటి అండ్ కం. ప్రై. లిమిటెడ్, 128, మహాత్మా గాంధీ రోడ్, సికింద్రాబాద్-3
అధరైజ్డు డీలర్లు : 1. హైద్రాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రై లిమిటెడ్, యం. జి. రోడ్, సికింద్రాబాద్ — న్యూ బస్ స్టాండ్, మహబూబ్‌నగర్. 2. తెలంగాణా ట్రేడర్స్, జైప్రకాష్, నారాయణ్ రోడ్, వరంగల్ — స్టేషన్ రోడ్, ఖమ్మం. 3. నలమాసు కొండయ్య అండ్ కం., ఉస్మాన్ గంజ్, కరీంనగర్. 4. నాగార్జున ట్రేడర్సు, సుభాస్ రోడ్, నల్గొండ.

"పాలు పంట పట్నం పాలు
పచ్చడి మెతుకులు మనవాలు
పల్లెటూళ్లకథ ఇంతేన
ఎన్నాళ్లిలాగ జరిగేను
ఫిబ్రవరి 25 విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం.
అశోక్ మూవీస్
పవిత్రబంధం
దర్శకుడు: వి. మధుసూదనరావు
నిర్మాత: టి. గోవిందరాజన్
కథ: యోగ
NVKR

మహాశివరాత్రి పర్వదినమున అర్ధరాత్రి ఆటకలదు
నేడేచూడండి తప్పకచూడండి మీ అభిమాన థియేటర్‌లో
కట్టెకి కంకణం లో
చూచి ఆనందించండి!
విజయవాడ — అలంకార్, నవరంగ్
గుంటూరు — సరస్వతి పిక్చర్సు ప్యాలెస్, నాజ్ థియేటర్
పిఠాపురం — అలంకార్, చిత్రాలయ
రాజమండ్రి — సమారి పిక్చర్సు ప్యాలెస్, అశోక్
కాకినాడ — మినర్వాటాకీస్, కల్పన
ఏలూరు — గోపాలకృష్ణటాకీస్, కేసరిపిక్చర్సు ప్యాలెస్
మచిలీపట్టణం — కృష్ణకిషోర్, మినర్వాటాకీస్
నెల్లూరు — శ్రీనివాసమహల్, లీలామహల్
మరియు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్య కేంద్రములలో

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
వారు ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ప్రారంభించనున్న కొత్త శాఖలకు ఈ క్రింది వారు కావాలి
మేనేజర్లు
వుంచి చొరవ, చురుకుతనం, వాకచక్యం, కార్యదక్షత కలిగి చూపరులైన మెరికలాంటి యువకులు అయివుండాలి. వయస్సు 30-35 సంవత్సరాల మధ్య. మంచి కుటుంబానికి చెందినవారు, విద్యావంతులు అయివుండాలి. కొంత పూర్వానుభవం వుంటే మంచిది. అజమాయిషీ చేసే మెలకువ, నేతృత్వానికి కావలసిన అడుపు వుండాలి.
ఎక్కౌంట్స్ అసిస్టెంట్స్
అభ్యర్థులు బి. కాం. ఉత్తీర్ణులై వుండాలి. ఎక్కౌంటు పుస్తకాల నిర్వహణకు కావసిన అనుభవపూర్వకజ్ఞానం అవసరం. మంచి టైపిస్టు తప్పనిసరి. పూర్వానుభవం వుంటే మంచిది. వయస్సు 25-30 మధ్య.
టైపిస్టులు
వడి, వేగం, నిర్దుష్టత, అనుభవం గల యువతీ యువకులెవరైనాసరే, షార్టుహాండు వచ్చివుంటే ఇంకా మంచిది. వయస్సు 25-30 మధ్య.
ఇటీవల తీసిన ఫొటోగ్రాఫుతో సహా, వయస్సు, విద్యార్హతలు, అనుభవం, ఆమోదింపగల కనీస జీతం, పనిలో చేరగలిగే సమయం, ముప్పుగు వివరాలతో వెంటనే స్వదస్తూరితో దరఖాస్తు పెట్టండి. తెలుగు మాతృభాషగా గల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు పెట్టాలి.
మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
అబిడ్ సెంటర్, హైదరాబాదు-1.

విజయవాడ పురజనులకు అపూర్వ అవకాశం!
ఓర్వశి 70mm ఎయిర్ కండిషన్డ్
థియేటర్‌లో ప్రప్రథమంగా ప్రత్యేక ప్రదర్శనలు!
26-2-71 నుండి ప్రతి రోజూ మధ్యాహ్నం 1 గంటకు మరియు ఆదివారం ఉదయం 9-30 కి ప్రత్యేక ఆటలు
హాన్ ఫిల్మ్ స్టూడియోస్, మాస్కో, రష్యావారి ఇంగ్లీషు చిత్రం
ఫార్ ఇన్ ది వెస్ట్ (FAR IN THE WEST) (యుద్ధపై దీల తిరుగుబాటు) 70MM సోవోకలర్
రెండవప్రపంచయుద్ధకాలములో జర్మనీపై రష్యన్ ఫ్రెంచి సైదీలుచేసినతిరుగుబాటుగాథ!
ముఖ్యగమనిక :— "మెకన్నాస్ గోల్డ్" చిత్రం మామూలుగా గం. 3-30, 6-30, 9-45 ప్రదర్శింపబడును.

నన్నుఆనందంపైపు పరిగెత్తించావు-
అనుకోనిమాధుర్యాన్ని చవిచూపావు
కాని-చివరకు కలచేసి అర్థాంతరంగా
అదృశ్యమైపోయావు!
శ్రీఫిల్మ్స్
మనసు-మాంగల్యం
తప్పక చూడండి!
SUVARNA

"కమ్మని దాకటి దాచాను
ఇమ్మన్నవి నీకు ఇస్తాను
మీ మత్తు పైకం దాచుకునే
పైక్ బాంబ్
విజయలలిత
విజయవంతంగా నడుస్తోంది!
తప్పక చూడండి!
మేనగాడు
అందరికీ
సంగీతం: కె. మహాదేవన్
విజయ అప్పుడుపాటి మల్లికార్జునరావు (116)
ప్రధాన పాత్రలలో
NANDI

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.